స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 22

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 83 : : హైదరాబాద్, శనివారం 1 - 4 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101376

భారత ప్రభుత్వ పింఛను నిబంధనలు

హైదరాబాదు, మార్చి 31: ఆంధ్రప్రదేశ్ [illegible] ముఖ్యమంత్రి శ్రీ [illegible] అధ్యక్షతన మంత్రివర్గము భారత ప్రభుత్వ పింఛను నిబంధనలను [illegible] ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వోద్యోగులకు [illegible] నిర్ణయించింది.

సికింద్రాబాద్ [illegible] వసూలుచేసిన [illegible] ఫీజుక్రింద వసూలుచేసిన [illegible] కొనుటకు అనుమతించుటకు కూడ మంత్రివర్గం నిర్ణయించింది. ఈ మొత్తం [illegible] సంవత్సరము దాదాపు [illegible] నుండి. [illegible] సంవత్సరాలక్రితం మలక్‌పేటలో [illegible] భూమి కొన్నది.

శ్రీ కొయిరాలా నిరాహార దీక్ష

ఖట్మాండూ, మార్చి 31

[illegible] నిర్బంధములోనున్న నేపాలు ప్రధాని బి. పి. కొయిరాలా గత [illegible] నిరాహారదీక్ష సాగిస్తున్నట్టు తెలుస్తున్నది. అధికారులు పట్టనే ఈ వార్తను ధృవపర్చలేదు.

శ్రీ కొయిరాలాను [illegible] తీసుకపోవాల్సుంటుందని నిన్న నేపాలు [illegible] వార్తలవల్ల తెలుస్తున్నది. ఆయన గతసంవత్సరం డిసెంబరు 15న నిర్బంధంలోకి తీసుకోబడ్డారు. ఈ నిరాహారదీక్షకు కారణాలు తెలియనప్పటికి [illegible] తనపై [illegible] ఆరోపణలపై విచారణ జరపడంకోసమని ఆయన ఈ దీక్ష కొనసాగిస్తున్నారని భావించబడుతున్నది.

ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్యకు విజయవివేకానంద అనుగ్రహాన్ని శ్రీ పాలా వెంకటసుబ్బయ్య మార్చి 30వ తేదీన అంకితమిచ్చారు. ఈ కార్యక్రమానికి శ్రీ గడియారం వెంకటశాస్త్రి ఎమ్. ఎల్. సి. అధ్యక్షత వహించారు.

మంత్రివర్గ విస్తరణ వ్యవహారంలో ప్రతిష్టంభన

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణగూర్చి ప్రదేశ్ కాంగ్రెస్‌లోని ఉభయవర్గాలమధ్య సంప్రదింపులు సఫలం కానందున ఇక్కడి పరిస్థితిని కాంగ్రెస్ హైకమాండుకు నివేదించి వారి సలహాను పొందుటకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు ఢిల్లీ వెళ్లారని భావింపబడుతున్నది.

కేంద్ర ఉపమంత్రి కృష్ణప్ప బెంగుళూరు వెళ్ళేముందు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ మంత్రివర్గవిస్తరణ వ్యవహారాన్ని రాష్ట్ర నాయకులకే వదిలారని వారు ఏదయితే నిర్ణయానికి వస్తేనమకు కాంగ్రెస్‌కు సర్వమామోదం చేయడానికి సిద్ధం కోరికలను సూచించారు. కొత్తమంత్రుల ఎంపికపై ఉభయవర్గాలమధ్య పేర్కొనబడిన విషయంపత్రికాపాఠకులు ఎరుగుదురు

మధ్యవర్తిత్వానికై యిక్కడికి వచ్చిన కేంద్ర ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప మొన్న రాత్రి, నిన్న రాత్రి ఉభయవర్గాలతోను చర్చలు జరిపారు. ఈ చర్చల్లో శ్రీ రాంరెడ్డి (ఎం. పి) కూడా పాల్గొన్నారు. ఈ చర్చల నిమిత్తమే శ్రీ కృష్ణప్ప తన బెంగుళూరు ప్రయాణాన్ని రెండుసార్లు వాయిదావేసుకోడంకూడా జరిగింది.

నిన్న రాత్రిచర్చలవల్లకూడా ఏమీ పరిష్కారమార్గం కుదరనందున శ్రీ కృష్ణప్ప, శ్రీ రాంరెడ్డి విమానంలో యీ ఉదయం బెంగుళూరుకు వెళ్ళిపోయారు.

ఎన్. జి. ఓ. ల సంఘ సభలు సమాప్తం

హైదరాబాద్, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘ మహాసభలు ముగిశాయి.

ప్రస్తుతంప్రభుత్వ కార్యాలయాల్లో పని జరుగుతున్న విధానాలు, ప్రభుత్వోద్యోగుల సర్వీసు నిబంధనలు శాంక్షన్ నిబంధనలు, వివిధశాఖలలోప్రస్తుతం ఉన్న రకరకాల విధానాలు అన్నీ సవరించేందుకు సభ ముందుకు తేబడిన ప్రతిపాదనలన్నీ పరిశీలించ బడ్డాయి. ఈ వ్యవహారాలలో ప్రభుత్వానికి పూర్తి వివరాలతో ఒక నిర్మాణాత్మక సూచనఇవ్వడానికి తీర్మానించబడింది.

కరువుభృతిని జీతంలోకలిపివేయాలనీ, అదనపుకరవుభృతి, గృహభత్యం నష్టపరిహారపు అలవెన్సులు రెండో కేంద్ర పేకమిషన్ సిఫార్సులప్రకారం ఇవ్వాలనీ కోరుతూ ఒక తీర్మానము చేయబడింది.

ప్రస్తుతం హైదరాబాద్ వెలువలకు ట్రాన్స్‌ఫర్ కావలసి ఉన్న రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ ఎ. శ్రీరాములును ట్రాన్స్‌ఫర్ చేయకుండా ఇక్కడే ఉంచాల్సిందిగా కోరుతూ తీర్మానించబడింది. ఈవిషయమై మార్చి 29 న ఒక రాయబార వర్గం ముఖ్యమంత్రిని కలిసిందికూడా.

1931 కి యీ దిగువ కార్యకర్తలు ఎన్నికయ్యారు: ఎ. శ్రీ రాములు (అధ్యక్షుడు), కె. వి. రాజారావు (అసోసియేట్ ప్రెసిడెంట్), ఎ. మహబూబ్, ఐ. రామకృష్ణరాజు (ఉపాధ్యక్షులు). వై. సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి) ఎస్. శ్రీ పతి రావు (కోశాధికారి.)

ఉత్తమ చిత్రాలకు బహుమతుల పంపకం

ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ చే

న్యూఢిల్లీ, మార్చి 31

దేశంలో తలెత్తుతున్న విచ్ఛిన్నకర తత్వాల నిర్మూలించి జాతీయ సమైక్యతను సాధించడానికి సినిమా బలవత్తరమైన సాధనగా రూపొందాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఫిలిం ప్రొడ్యూసర్లకు సలహా ఇచ్చారు.

1959లో తయారు చేయబడిన చిత్రాలలో కేంద్రప్రభుత్వ బహుమతుల పొందిన వానికి నేటిసాయంత్రం విజ్ఞానభవనంలో ఉపరాష్ట్రపతి అవార్డుల పంచిపెట్టారు.

ఫిలిం ఉత్పత్తి దారులు నైతిక మరియు ఆధ్యాత్మిక విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని దబ్బుకేసుకోవడమే ప్రధాన ఆశయంగా చిత్రాల నిర్మించరాదని దేశవునైతిక విలువల అభివృద్ధిపరచడానికిమనఫిలిం పరిశ్రమ దోహదమివ్వగలదని శ్రీ రాధాకృష్ణన్ ఆశించారు. ఫిలిం ఆర్టిస్టులు ఉపరాష్ట్రపతి చేతుల్లో బహుమతుల పొందారు. బహుమతి ప్రదానోత్సవానికి వి. శాంతారామ్, పృథ్వీరాజ్ కపూర్, హృషీకేశ్ ముఖర్జీ, బాల్ రాజ్ సహనీ, రాజేంద్రకుమార్, తైరాజ్, కె. ఆసిఫ్, పద్మిని, ఉషా కిరణ్, లలితాపవార్ హాజరయినారు.

ఇంతకు క్రితము ప్రభుత్వ బహుమతుల పొందిన వారిలో పలువురు ఇప్పుడు గూడా బహుమతుల పొందుటంతకు తమకు సంతోషాన్ని కలిగిస్తున్నదని ఉత్తమ చిత్రాల నిర్మాణములో వారు చేస్తున్న కృషి ఫలిస్తున్నదని ఈ బహుమతులు రుజువు చేస్తున్నాయని రాధాకృష్ణన్ పేర్కొన్నారు. సమాజంపై ఫిల్ముల ప్రభావము అధికమని ఇవి ప్రజల గుణగణాలను నైతిక విలువలను పెంచేవిగా ఉండాలని ఉపరాష్ట్రపతి కోరారు.

హిందూస్థాన్ ఫ్యాక్టరీకి 3.75 లక్షల లాభం

న్యూఢిల్లీ, మార్చి 31

1955, ఆగస్టు నెలలో ప్రభుత్వమే నేరుగా మేనేజ్‌మెంటు క్రిందకు తీసుకొని వచ్చినప్పటి నుండి 1960 మార్చి 31వ తేదీ వరకు హిందూస్థాన్ గృహనిర్మాణ ఫ్యాక్టరీకి మొత్తం సుమారు 9.75 లక్షల రూపాయల లాభం వచ్చింది 1960, మార్చి 31 కి ముందు ఎనిమిది మాసాలలోను రూ 1.86 లక్షలకంటె ఎక్కువే లాభం వచ్చింది. 1955 నుండి అప్పటివరకు ఇంత లాభం ఎప్పుడూ రాలేదు ఈ మొత్తం గత నాలుగు సంవత్సరాలలోనూ ఫ్యాక్టరీకి వచ్చినమొత్తంలాభంతోసమానమైనది.

1959 సెప్టెంబర్ 1 నుండి 1960 మార్చి 31 వరకు సుమారుగా రూ. 21. 71 లక్షల విలువగల, గృహనిర్మాణానికి పనికివచ్చే, ప్రీ స్ట్రెస్డు, ప్రీకాస్టు కాంక్రీటు సరుకులను ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తిచేసింది. ఈ సామగ్రి ఇంత పెద్ద ఎత్తున ఇదివరకెప్పుడూ ఉత్పత్తి కాలేదు ఈ లెక్కన పూర్తి సంవత్సరానికి రూ. 32.57 లక్షల విలువ చేసే సరుకు ఉత్పత్తి కాగలదు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుండి 134,000 ప్రీకాస్టు కాంక్రీటు స్తంభాలు, భవనాల కొరకై ప్రీఫాబ్రికేటెడ్ సరుకులఉత్పత్తి చేసువలసిందని ఫ్యాక్టరీకి ఆర్డర్లు కూడా అందాయి.

సూతన సామగ్రులను ఉత్పత్తి చేయడానికి గల అవకాశాలను అన్వేషిస్తున్నారు. ప్రస్తుతం మనదేశం దిగుమతి చేసుకొంటున్న పెన్సిల్ స్లాట్ల ఉత్పత్తిని కూడా ఫ్యాక్టరీ ప్రారంభించవచ్చును.

ప్రస్తుత సంవత్సరపు ఉత్పత్తి లాభాలు గత సంవత్సరాల ఉత్పత్తి లాభాలను మించగలవని కూడా ఆశిస్తున్నారు.

కార్మికులు తమకోర్కెలసాధనకు సమష్టి ప్రయత్నం చేయాలి

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి హితవు

కోయంబత్తూర్, మార్చి 31

కార్మికుల కోరికలు ఒకే విధమైనవిగా వుంటాయి కనుక వారు వివిధ పార్టీల సంఘాలకు సంబంధించిన నాయకులు యిచ్చే వాటితో నిమిత్తంలేకుండా తమ యజమానులతో కోరికల నెరవేర్చుకొనుటకు సమష్టిగా ప్రయత్నం చేయాలని నేడు కేరళ గవర్నర్ శ్రీ వి. వి గిరి సలహా ఇచ్చారు.

కేరళలో కార్మికులు వివిధ సంఘాలకు చెందినవారయినా వాని సిద్ధాంతాలు వేరయినా తమ హక్కులను పరిరక్షించుకొనుటకు సమష్టిగా ప్రయత్నిస్తారని ఆయన ఉదాహరించారు.

కోయంబత్తూర్ ఉత్పత్తి సంఘం, దక్షిణ భారత టెక్స్‌టైల్ పరిశోధక సంఘం జాతీయ ఉత్పత్తి సంఘం మద్రాసు విభాగముతోకూడి కార్మిక సంఘాల ప్రతినిధులకు నిర్వహించిన మూడువారాల పని- పరిశీలన శిక్షణ సమాప్తి సందర్భమున ఏర్పాటు చేయబడిన సమావేశంలో ఉపన్యసిస్తూ శ్రీ గిరి పై విధంగా అన్నారు.

భారతదేశములో మొట్టమొదటి పర్యాయంగా నిర్వహింపబడిన యీ శిక్షణలో భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, హింద్ మజ్‌దూర్ సభ, మద్రాస్ కార్మిక సంఘములకు చెందిన కార్మికులు పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొన్న 15 గురికి గవర్నర్ గిరి పట్టా ప్రదానం చేశారు.

పరిశ్రమలలో శాంతిని నెలకొల్పాలనికోరుతూ ప్రభుత్వరంగమందయినా ప్రయివేటు రంగమందయినా యజమానులు, కార్మికులు తాము పారిశ్రామిక పద్ధతిలో భాగస్వాములమని భావించునంతవరకు ఉద్యోగుల పరిస్థితులందును, పారిశ్రామిక లాభాలందును మెరుగు మృగ్యమే అవుతుందని శ్రీ గిరి అన్నాడు.

నాణ్యతతో కూడిన వస్తువులను ఉత్పత్తిచేయాలని, లేకున్న విదేశీ ఎగుమతులకు దెబ్బతగులుతుందని శ్రీ గిరి చెప్పారు సమైక్యతాభావము, సత్యము ఉద్యోగులందు దృఢ నమ్మకము వారి ధ్యేయమై ఉండాలి.

కాయిర్ నూలు తయారు పరిశ్రమ చేయు పుర్దేశంతో సన్నిహితమైనకతో కలిపి ఎగుమతి చేయగా ఆ నూలు తిరిగి [illegible] గుండరస్సు నొకదానిని శ్రీ గిరి తెలిపారు. ఇట్టికుళ్ళేస్టలవల్ల ఎగుమతులు దెబ్బతింటాయి. అందుకే వస్తు నాణ్యతను ఎగుమతికి పూర్వము బాగా పరిశీలించాలి. అలాకాకున్న పరిశ్రమకే వినాశము కలుగుతుందని శ్రీ గిరి హెచ్చరించారు.

కార్మికులుతమ బాధ్యతలను, విధులనుగుర్తెరుగుచు శక్తివంతమైనదిగా పనిని నిర్వర్తించాలి. కార్మిక సంఘాలు తమ కోర్కెలకై పోరాటములను మాని అధికోత్పత్తికై శ్రద్ధ వహించాలని గవర్నర్ శ్రీ గిరి హితోపదేశం చేశారు.

అవసరమైతేకటాంగాకు సమితి సేనల తరలింపు

అన్నివిమానాలను సిద్ధంగా ఉంచుటకు ఉత్తర్వు

లియోపాల్డువిల్లి, మార్చి 31

లుముంబా అనుయాయులైన బలుబాతెగలనుండి మానోనో మెసింగ్ కేంద్రాన్ని ప్రెసిడెంట్ పోంబేసేనలు వశపరచుకున్నందున కటాంగా రాష్ట్రమునకు అవసరమైతే సమితి సేనలను తరలించు నిమిత్తం అందుబాటులోనున్న అన్ని విమానాలను సిద్ధముగా నుంచుటకు కాంగోలోని సమితి అధికారులు నేడు ఉత్తర్వులు జారీచేశారు.

ఓరియంటేల్ రాష్ట్రము నుండి మానోనోను యీ సంవత్సరారంభములో లుముంబా సేనలు వశపరచుకొని యుండెను. ఇది పోంబేకు వ్యతిరేకించు ఉత్తరకటాంగా లులుబా రాష్ట్రమునకు రాజధానిగా చేయబడింది. ఇప్పుడు దీనిని పోంబే సైన్యాలు ఆక్రమించుకున్నాయి.

అన్ని ప్రయాణాలను ఆపి సమితి విమానాలు ఎన్నెండు లియోపాల్డువిల్లి విమాన కేంద్రంలో సిద్ధంగా వుంచబడ్డాయి.

ఈమానంలో లియోపాల్డువిల్లికి విచ్చేసిన భారత సేనలను కటాంగాకు సంపుటకు యెట్టి కార్యక్రమమూ లేదని ఒక సమితి అధికారి తెలియజేశారు. మానోనోకు 2 వందల మైళ్ళ దూరంలోనున్న కామినీ స్థావరంలో భారత సేనలుంచ బడుతాయని సమాచారముందికదే.

భువనగిరిలో వడగండ్ల తుఫాను వివరాలు

(మా వి)

భువనగిరి, మార్చి 31

భువనగిరిలో వడగండ్ల తుఫాను గురించి పి టి ఐ. కథనాన్ని నిన్నప్రచురించాం. మా విలేఖరి కొన్ని వివరాలను నేడు అందజేశారు. అవి ఇక్కడ ఇస్తున్నాం:

"27 వ తేదీ మధ్యాహ్నం 2-30 లకు భువనగిరిలో ఆకాశము కారుమబ్బులతోనిండి పెద్ద ఎత్తున గాలి దుమారంతో బాటు రాళ్ళ వర్షము పడి 5 నిమిషాలలో పట్టణంలోని పందలాది చెట్లు నేలమట్టమై, విద్యుచ్ఛక్తి తంతి తీగెలు తెగిపోయినవి. వచ్చంకట్ట శివాలయములో హనుమాన్ మందిరము నందు చదువుకొంటున్న విద్యార్థులు వంగరి ప్రభాకర్, దాత్రికు చెంద్రయ్య, హాస్టల్ ఉద్యోగి చాకలి రాములు అకాల మరణానికి గురియైనారు. 6 గురి స్త్రీలకు బలమైన గాయాలు తగిలినందున సికింద్రాబాద్‌కుపంపిఆసుపత్రిలో చేర్చారు. పట్టణంలో పాన్ దుకాణాలు ఎగిరిపోయి ముగ్గురికి గాయాలు తగిలినవి. కొన్ని వేలఎకరాల పరిపంటరాళ్ళ వర్షమునకే నష్టమైనది. సుమారు 40 గుడిసెలు నాలికి పైకప్పులు లేచిపోయినవి భవానిటాకీస్, భారత్ టాకీస్, పట్టేలు బస్టు హాస్పటల్ గది పోలీసు స్టేషన్; గోదాము రేకులు గాలికి లేచిపోయినవి. ప్రమాదం జరుగలేదు పౌరిక అధికారులు తగిన సహకారము తీసుకున్నారు.

వివిధ అభివృద్ధిపనులకు దాదాపు 152 వేలు

హైదరాబాదు, మార్చి 31

రాంకోట్, లింగంపల్లి, జమిస్తాన్‌పూర్, చిక్కడపల్లి, ముషీరాబాద్, కవాడిగూడ బస్తీలలో ముగ్గురు శాలువల నిర్మాణమునకు రు. 79 450 ఈసామియా బజార్, రోమల్ గూడ, జమిస్తాన్‌పూర్, కవాడిగూడ, నారాయణ్ గూడలలో సిమెంట్ కాంక్రీటు మరియు మొరమురోడ్లు వేయుటకు వెయినగా రు. 34,721 మరియు రు 22,230; రామ్‌కోట్, ఈసామియా బజార్, చిక్కడ్‌పల్లి బస్తీలలో నీటికొళ్ళాయిలపై ఆస్బెస్టాస్ పాకలు వేయుటకు రు. 5,782ను హైదరాబాద్ పురపాలక సంఘ పనుల ప్రత్యేక సంఘం మంజూరు చేసింది.

ఈసామియాబజార్, రామ్‌కోట్ బస్తీలకు విద్యుద్దీపాలు వెలిగించుటకు రు. [illegible] ఖర్చు పెట్టబడింది ఈ మొత్తంలోనూ లింగంపల్లి, రోమల్ గూడలలో ఎడ్డాకవరులు ఏర్పాటుకు రు. 8[illegible]0. రాంకోట్ లో స్నానాలగదుల నిర్మించుటకు మరో 19[illegible] రూపాయలు కూడ మంజూరు చేయబడినవి.

మేయరుచే రు. 3 వేల బహుమతి బాండ్ల విక్రయం

నగరంలో ప్రత్యేక బాండ్ల విక్రయ సప్తాహం సమాప్తి

హైదరాబాదు, మార్చి 31

మార్చి 22 న ప్రారంభింపబడిన ప్రత్యేక బహుమతి బాండ్ల విక్రయ సప్తాహము నేటితో సమాప్తమైంది. ఈ సందర్భములో మొత్తమెంత సేకరించబడిందో యిప్పుడప్పుడే తెల్పిచెప్పలేకున్నా ప్రయత్నము ఆశాజనకంగానే సాగిందనవచ్చు.

నేడు మేయర్ శ్రీ దుర్గాబాయ్, శ్రీ బనారసీలాల్ గుప్తాతో కూడి పత్రికా గట్టి, చార్‌మినార్ ప్రాంతాలలో తిరిగి వివిధ దుకాణాలకు రు. 3000 విలువగల బహుమతి బాండ్లను విక్రయించారు. ఈ సందర్భమున దోవనపోయేవారు కూడ కొందరు ఆదుగకముంచే యిష్టపూర్తిగా బాండ్లను కొన్నారట.

యూనివర్సిటీ గ్రాంట్లు కమిషన్ సూచించిన వేతనాలు

1961 మార్చి 1 నుండి ప్రభుత్వ-ప్రయివేట్ కళాశాలల్లో అమలుకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 31

ప్రభుత్వ కళాశాలల్లోను ప్రయివేటు కళాశాలలలోను పని చేస్తున్న అధ్యాపకులకు యూనివర్సిటీ గ్రాంట్ల సంఘం సూచించిన జీతాల స్కేళ్ళ ప్రకారం వేతనాలు మార్చి [illegible] అమలు చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించిందని నేడు విద్యాశాఖా మంత్రి శ్రీ ఎస్ బి. పట్టాభిరామారావు పి టి ఐ విలేఖరికి తెలియజేశారు.

కొత్తస్కేళ్ళు అమలుజరుపడంలో అయ్యేఖర్చులో 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం, మిగతాది విద్యాసంస్థల యాజమాన్యాలు భరిస్తాయని ఆయన వివరించారు.

రైలు ప్రమాదంలో 32 మందికి గాయాలు

ప్యాసింజరు బండి గూడ్సు ట్రైన్‌తో ఢీకొంటే

బొంబాయి, మార్చి 31

30 ఆదివారం ఇటార్సి కుర్లా ప్యాసెంజరు బండి బోరివాలీ-దోంగర్‌గామ్ స్టేషన్‌లమధ్య నేటి ఉదయము గూడ్సుబండితో ఢీకొనడంవల్ల 32 మందికి గాయాలు తగిలాయి. వీరిలో 24గురుప్రయాణీకులు మిగతా 8 మంది రైల్వే ఉద్యోగులు.

నాగపూర్‌లో కాల్పులు: ఒక నిమృతి

నగరంలో జరిగిన మూడు సంఘటనల్లో పలువురికి గాయలు

నాగపూర్, మార్చి 31

నాగపూర్ నగరములో మస్కాసత్ ప్రాంతమందుగల మునిసిపల్ కార్పొరేషన్ గిడ్డంగిని కాపలా కాస్తున్న పోలీసు దళములోని ఒక సాయుధ పోలీసు భటుడు, గత అర్ధరాత్రికి ముందు అక్కడ గుమికూడిన ప్రజను చెదరగొట్టే ఉద్దేశ్యముతో జరిపిన కాల్పుల ఫలితముగా ఒకడు మృతి చెందాడు

6 వేల మంది ప్రజానీకము గిడ్డంగిని కొల్లగొట్ట ప్రయత్నించిన కారణంగా పోలీసులు కాల్పులు జరిపారని తెలియవస్తుంది.

పోలీసు కాల్పులలో గాయపడ్డ వ్యక్తిని చికిత్సా నిమిత్తము ఆస్పత్రికి తీసుకు పోవటము జరిగింది

నగరములోని యిత్వారీ ప్రదేశములో నేటి పరిస్థితి ఉద్రిక్తముగా ఉన్నది.

ఈరోజు ఉదయము ప్రజల గుంపు యిత్వారీలోని పోస్టాఫీసుకు నిప్పు పెట్టాలని చేసిన ప్రయత్నము ఫలించలేదు. ఈ సందర్భములో పోలీసులు జనంపై పలుసార్లు బాష్పవాయు ప్రయోగము చేశారు. తరువాత ప్రజలు చెదిరి పోయారు. నగరంలోని మిగతా ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతముగానే వున్నది.

ఇత్వారీలోని దుకాణాలు నిన్నటిలాగానే నేడుకూడ మూసి వేయబడి వున్నవి. ఈ విధముగా జరగటం చాల శ్రేయోదాయకమని వ్యాపారస్తులు అనుకొంటున్నారు

నగరంలో తిరిగేబస్సులు ఇత్వారీ ప్రాంతములో తప్పకుండా నిలుపుదల చేయబడ్డాయని యీ పరిస్థితే నేటి మధ్యాహ్నమువరకు యథాతథంగా నిలిచి వుందని తెలుస్తున్నది.

బాష్పవాయు ప్రయోగం

నిన్న సాయంత్రము పోలీసులు, నాగపూర్‌కు చెందిన మహాల్ ప్రాంతాలలో నాగవిదర్భ ఆందోళనసమితి వారు బయలుదేరతీసిన ఊరేగింపును చెదరగొట్టడానికి రెండు పర్యాయములు లాఠీచార్జీ బాష్పవాయు ప్రయోగము చేశారు.

బొంబాయి పోలీసు చట్టము క్రింద జిల్లా మేజిస్ట్రేట్ నిషేధాన్ని అమలు పర్చారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ జన్మదినోత్సవాలకు నిరసన తెలుపుటకు సమితి [illegible] బహిరంగ సభలో పాల్గొని తిరిగి వస్తున్న కార్యకర్తలలో కొందరు రాళ్ళనిరవడంతో తగాదా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి శ్రీ చ్యవన్ జన్మదినోత్సవాలను నాగపూర్ పౌరులు ఏర్పాటుచేశారు.

ఆందోళన సమితి ఆధ్వర్యాన బయలుదేరతీసిన విదర్భ నండిక విగ్రహపు ఊరేగింపులో పాల్గొన్న రెండు వేలమంది కొత్వాలీ సమీపంలోకి రాగానే పోలీసులు వారిని నిరోధించి చెదరగొట్టప్రయత్నించారు.

ఊరేగింపు దార్లు చెదిరి పోవడానికి బదులు రాళ్ళు రువ్వారని మునిసిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఒక మోటారు వ్యానుకు నిప్పంటించారని పోలీసు అధికారులు ప్రకటించారు.

మార్కెట్లు దుకాణాల మూసివేత

నాగపూర్ పురప్రముఖులు కొందరు ఈవేళ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ జయంత్యుత్సవాన్ని ఏర్పాటుచేసేందుకు నిరసనగా నాగవిదర్భాందోళన సమితి వారు నేడు కాలించిన విజ్ఞప్తి ప్రకారం మార్కెట్లు, దుకాణాలు అన్నీ మూసివేయబడి హర్తాళ్ జరిగింది. సాయంత్రం నిరసనసభ జరుపుకొనడానికి జిల్లామేజిస్ట్రేటు అనుమతించారు. అదనపు పోలీసు బందోబస్తు చేయబడింది.

ఒరిస్సా రాష్ట్ర రజతోత్సవం

భవిష్యత్తునుఉజ్జ్వలముగా రూపొందించుకోవాలని గవర్నర్ శుక్త్యంకర్ సందేశం

కటక్, మార్చి 31

ప్రత్యేక రాష్ట్రంగా ఒరిస్సా ఏర్పడి 25 సంవత్సరాలయిన నేడు రజతోత్సవాన్ని జరుపుకుంటున్నది.

25 సంవత్సరాల క్రితము ఏర్పడిన ఒరిస్సా కేవలం మాట్లాడే ప్రజల ప్రత్యేక రాష్ట్రవాదం సిద్ధించినది.

ఒరిస్సా గవర్నర్ వై. ఎన్. శుక్త్యంకర్ ఈసందర్భంగా ఒక సందేశాన్నిస్తూ ఒరిస్సా ప్రజల భవిష్యత్తుఉజ్జ్వలముగా ఉండాలని [illegible]

ఈ ఇరవయ్యవ సంవత్సరాల పర్వకాలములో ఒరిస్సా విద్యా ఆరోగ్య పారిశ్రామిక సాంస్కృతిక సాంఘిక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఆర్థిక పరిస్థితులు గూడా చాలా వరకు బాగు పడినా [illegible] కృషి రాలా [illegible] మిగతా దేశము మరియు జాతితోపాటు ఒరిస్సా రాష్ట్రం గూడా అష్టమైన విధంగా అభివృద్ధి సాధించాలని గవర్నర్ తమ సందేశంలో కాంక్షించారు.

కామన్‌వెల్త్‌లో దక్షిణాఫ్రికా పునః ప్రవేశం

న్యూజీలాండ్, మార్చి 31

దక్షిణాఫ్రికా తిరిగి కామన్వెల్తులో చేరుటకు ఎప్పుడూ ఆటంకముండదని న్యూజీలాండు ప్రధాని శ్రీ కెయిత్‌హోలిక్ నేడిచట అన్నారు.

అయితే అలా చేరుటకు ముందు దక్షిణాఫ్రికా ప్రభుత్వము తన జాతి వివక్షతగా విధానాన్ని మార్చుకొన్నట్లు నక్కని నిదర్శనలు చూపుట అవసరమని కూడ ఆయన తెలిపారు.

ఆదర్శాలూ - ఆంతర్యాలు

శ్రీ సింగరాజు లింగమూర్తి రచించిన "ఆదర్శాలూ-ఆంతర్యాలు" అను నవల గోలకొండ పత్రిక ఆదివారం సంచికల్లో 2-4-61 ఆదివారం నుండి సీరియల్ గా మా పాఠకులకు అందిస్తున్నాం.

మెట్రిక్యులేటు టీచర్ల 'రికవరీల' ఆపివేత

ప్రభుత్వ నిర్ణయంపట్ల ఉపాధ్యాయ సంఘ హర్షం

హైదరాబాద్, మార్చి 31

మార్చి 30 వాడు "అప్రెంటిస్ బిల్లు" పై శాసనమండలిలో జరిగిన చర్చ సందర్భంలో కలుగచేసికొని శ్రీ వి. పి. రామవాచార్యులకు సమాధానమిస్తూ రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 1-11-1956 తర్వాత తెలంగాణా ప్రాంతమున 40-0-0 రు.లు, 45-0-0 రు.లు మూలవేతనంపై నియమింపబడి అతర్వాత 80-0-0 రు. లకు తగ్గింపబడిన మెట్రిక్యులేటు ఉపాధ్యాయులమండి చేస్తున్న "రికవరీలు" ఆపివేయాలని, ఇదివరకు "రికవరీలు" చేసిన వారి డబ్బు తిరిగి చెల్లించాలని ప్రభుత్వము నిర్ణయించినట్లు గావించిన ప్రకటనపట్ల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తన హర్షాన్ని ప్రకటించినది. సంవత్సరార్థంనుండి సుమారు రెండు వేల ఉపాధ్యాయులను కలవర పెడుతూ వచ్చిన ఈ రికవరీల భారం ఇప్పటికి తగ్గినందులకు ఉపాధ్యాయ సంఘము సంతోషపడినది అయితే వీరికివ్వవలసిన మూల వేతనంగూర్చి ఇంకా నిర్ణయం కాలేదని మంత్రిమండలి నిర్ణయంజరుగవలసి ఉందనీ ఆర్థికమంత్రి ప్రకటించారు. అది కూడా సత్వరమే నిర్ణయించి, ఉపాధ్యాయసంఘంతోరుతూ వచ్చినట్లు ఈమెట్రిక్యులేటు టీచర్లకు 45/-రు.లు మూలవేతన మివ్వాలనీ, 45-120 గ్రేడును 50-120 గా మార్చిన వాటినుండి 50/- రు. లు మూల వేతనమివ్వాలనీ వారు ట్రేనింగు పొందేవరకు ఇంక్రిమెంట్లు అపి ఉంచవచ్చునని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

ఈమెట్రిక్యులేటు టీచర్ల సమస్య వలెనే రాలాకాలంనుండి అపరిష్కృతంగా ఉండిపోయిన వాలంటరీ పాఠశాల ఉపాధ్యాయులకు 30-45 గ్రేడు వర్తింపచేసే సమస్య తెలంగాణ గ్రేడులలో మొదటి ప్రమోషను దొరికినవారికి పేకమిటీ విపారసుచేసిన కరువుభత్యము వర్తింపచేసే సమస్య 81-180, 180-190, 154-275 గ్రేడ్లలో మిగిలిపోయిన 75 % ఉపాధ్యాయులకు కొత్త గ్రేడ్లు వర్తింపచేసే సమస్య వెంటనే పరిష్కరించి ఉపాధ్యాయులకు మనశ్శాంతి కలుగచేయవలసిందనీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసినది.

మీ వయస్సు

37 సం॥ లు ఉన్న

మీరు వెనుకటివలె దగ్గరి నుండి చిన్న అక్షరములను చదువ జాలరా? ఎప్పుడైన పాయంకాలము చదువుతుండగా కొన్ని అక్షర పంక్తులు 2, 3 సెకండ్ల కాలము మీ దృష్టినుండి అదృశ్యమైనట్లు అగునా? లేక చదువు నపుడు తలనొప్పి, తల భారమని పించునా? మీకు బట్టలు కుట్టుటలో కష్టమని పించునా? సూదిలో దారము పెట్టజాలరా? బియ్యము ఇతర ధాన్యముల పరుటలో కష్టమనిపించునా? లేక చదువుటలో భారమని పించునా?

ఒక వేళ ఇట్లయిన యెడల ఇదే మంచి సమయము. మీ కండ్లను పరీక్షింపజేసి తగు కంటి అద్దములు చేయించుకొని వాడవలెను. కంటి పరీక్ష మాత్రమే సరిపోదు. కంటి అద్దము (లెన్సు) ఎన్నికకు కూడా ప్రఖ్యాత నేత్ర వైద్యుని సలహా అవసరము. వీరి సలహాతో ఏకీభవించవలెను. నేడే దేశపు ప్రఖ్యాత నేత్ర పరీక్షా నిపుణులు

డాక్టర్ లుఖ్మాన్ గారితో సంప్రదించండి:

మేనేజర్ పోరూం

డాక్టర్ లుఖ్మాన్ సాహెబ్

"జనతా ఆప్టిషియన్"

నిజాంపహాడ్, హైద్రాబాద్.

ఫోన్: 5141

మహిళలకు ప్రత్యేక పర్దా ఏర్పాటు కలదు.

దివాన్ దేవిడి వద్ద 2-4-61 ఆదివారం ఉ॥ 10-0 గం॥

గొప్ప వేలం

పెద్దమొత్తములో గల రంగూన్ టేక్ వుడ్ దూలములు వాసములు తలుపులు, కిటికీలు, ఇనుపకమ్ములు గర్డర్లు, ఆంగ్ షీట్లు, నిర్మాణపు సామగ్రి మరియు ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు సైకిళ్ళు, మరియు ఉపయోగాత్మకమైన అనేక వస్తువులు గలవు

నేడే తరలి

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్. ఫోన్: 5111.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1 ఏప్రిల్ 1961

శనివారము

పెరిగి పోతున్న జనాభా

మరే ఇతర ప్రజాస్వామిక దేశములో సాధింపబడని విజయాలు కొన్ని మన దేశములో స్వాతంత్ర్యానంతరము సాధింపబడుచున్నవి. మనదేశములోని ఓటర్ల సంఖ్య మిగతా ప్రజాస్వామిక దేశములలోని ఓటర్ల సంఖ్యకంటె మిక్కిలి ఎక్కువ. ప్రజాస్వామ్యములో మనదేశము అద్భుత ప్రయోగములు చేయుచున్నదని చెప్పవచ్చును. ఐదు సంవత్సరముల కొకసారి జనరల్ ఎన్నికలు, పది సంవత్సరముల కొకసారి జనగణ పరిగణన ఇట్టి ప్రయోగములే. ప్రపంచములోని ప్రజాస్వామిక దేశములలో మనది ప్రథమ ప్రజాస్వామిక దేశమనికూడ పేర్కొనవచ్చును. కొద్దిరోజుల క్రిందట దేశమంతట జరిగిన జనాభా లెక్కల అసంపూర్తి వివరాలు కొన్ని ప్రకటించ బడినవి. ఈవివరాల ప్రకారము గత పది సంవత్సరాలలో మన దేశపు జనాభా దాదాపుగా ఏడుకోట్లు హెచ్చినది. ఈ పెరుగుదల ఆర్థిక వేత్తలకు, ప్రణాళిక రచయితలకు కొంత ఆందోళనను కూడ కలిగించవచ్చును.

స్వాతంత్ర్యము తరువాత మొదటిసారి 1951 లో భారత దేశపు జనాభాలెక్కలుసేకరించబడినవి. పది సంవత్సరముల పిదప తిరిగి 1961 లో జనాభా వివరాల సేకరణ జరిగినది. ఈసారి జనాభా సేకరణ కొత్త పద్ధతులలో ఎక్కువవివరాలు సేకరించే దృష్టి తో జరిగినది. ప్రస్తుతము ప్రకటించబడినవి ఖచ్చితమైనవివరాలు కాకపోయినప్పటికిని వీటిలో పేర్కొనవలసినంత మార్పులు జరుగు అవకాశాలు కూడ చాలాతక్కువ. ప్రస్తుతము ప్రకటించబడిన జనాభా వివరాలలో గమనార్హమైనవి అందరి దృష్టిని ఆకర్షించే అంశములు చాలా ఉన్నవి. వీటిలో మొదటి అంశము ఏడుకోట్ల జనాభా పెరుగుదల. ఈ పెరుగుదల 1941-51 మధ్య కాలములో జరిగిన పెరుగుదల కంటె 60 శాతము హెచ్చుగా నున్నది. ద్వితీయ ప్రణాళిక అంచనా ప్రకారము 1970 కంటె ముందుగానే మన జనాభా 50 కోట్ల వరకు పెరిగే సూచనలు కనుపించుచున్నవి. భారతదేశపు జనాభాలోనిఈతీవ్రమైనపెరుగుదల ప్రభావము మన ఆర్థిక సాంఘిక విధానాలపై ఎంతో ఉండగలదు. అందువలన జనాభా పెరుగుదల ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించవలసియుండును. ప్రస్తుత వివరాల ప్రకారము భారతదేశపు జనాభాలోని పెరుగుదల అన్నిరాష్ట్రాలలోను ఒకే స్థాయిలో లేదు. అస్సాం, బెంగాల్ రాష్ట్రములలోని జన సంఖ్యలో తీవ్రమైన పెరుగుదల కనుపించుచున్నది. అదే సమయాన మద్రాసురాష్ట్రములోని పెరుగుదల మిక్కిలి తక్కువగా నున్నది. జనాభా లెక్కల అధికారుల అభిప్రాయాల ప్రకారము అస్సాం, బెంగాల్ రాష్ట్రముల యందలి తీవ్రమైన పెరుగుదలకు కారణము ఆ రాష్ట్రాలలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధి మరియు పాకిస్తాన్ టిబెట్ లనుండి తరలి వచ్చిన శరణార్థులు. మద్రాసులో విజయవంతముగా నిర్వహింపబడుతున్న కుటుంబ నియంత్రణ పథకము అచటి తక్కువ పెరుగుదలకు కారణమని ఊహింపబడుచున్నది. అస్సాం, బెంగాల్ రాష్ట్రాల యందలి తీవ్రమైన జనాభా పెరుగుదలకు పారిశ్రామికాభివృద్ధి కారణము కావడం సంతోషించదగిన విషయము. ఇది మన ప్రణాళిక సాధించిన విజయముగా కూడ తలచవచ్చును.

ద్వితీయ జనాభా సేకరణ వివరాలలో మరొక విశేషము పురుషుల సంఖ్యతో పోల్చి చూసినపుడు స్త్రీలసంఖ్యతగ్గుట. కేరళ హిమాచల ప్రదేశ్ రాష్ట్రాలలో తప్ప మిగతా అన్నిరాష్ట్రాలలో ఈ విశేషము కనుపించుచున్నది. దీనికి సరియైన కారణాలు ప్రకటించబడలేదు. ప్రభుత్వము సకాలములో గుర్తించి తగుచర్యలు తీసుకోవలసిన మరొక అంశము మన పట్టణాలలోని జనసంఖ్యలో కనుపించుచున్న తీవ్రమైన పెరుగుదల. పట్టణాల క్రమమైన అభివృద్ధికి, సాంఘిక శాంతికి ఈ తీవ్రమైన పెరుగుదల ఆటంకము కలిగించే ప్రమాదము కలదు. కుల జనాభా వివరాలవల్ల స్పష్టపడిన మరొక సత్యము భూమిమీద యొత్తిడి. పారిశ్రామిక అభివృద్ధి జరుగుతున్నప్పటికిని ఇంకను భూమిపై ఆధారపడే వారి సంఖ్య మితిమీరి పోవుచున్నది. ప్రణాళికావేత్తలు గమనించవలసిన అంశాలలో ఇది ముఖ్యమైనది. వ్యవసాయకముగా, పారిశ్రామికముగాతగిన అభివృద్ధి జరిగి, కుటుంబ నియంత్రణ పథకము విజయవంతముగా అమలుజరిగినచో మనము జనాభా పెరుగుదలకు భయపడవలసిన అవసరము ఉండదు.

లోకసభలో కమ్యూనిస్టుల వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 31

నిన్న లోకసభలో కమ్యూనిస్టు సభ్యులు వాకౌట్ జరిపారు.

హోంశాఖ డిమాండ్లపై చర్చలో కమ్యూనిస్టు పార్టీవారికి తగు అవకాశం యివ్వలేదని ఒక్క సభ్యుని మాత్రమే మాట్లాడనిచ్చారని శ్రీ టి. బి. విఠల్ రావు ఫిర్యాదుచేశారు. దానిపై స్పీకర్ పరిస్థితుల్ని వివరించి అప్పటికి మొట్టమొదట కమ్యూనిస్టు సభ్యుడే మాట్లాడేట్లు పైగా నిర్దిష్ట సమయాన్ని మించి మాట్లాడేట్లు ఏర్పరచానని తెలిపారు. దానికి శ్రీ విఠలరావు అంగీకరించక తన కాగితాలు తీసుకొని వెళ్ళిపోవడానికి సిద్ధపడ్డారు.

అప్పుడు స్పీకర్ "మీరు వాకౌట్ జరిపిట్లయితే అది అధ్యక్షుని నిర్ణయం పట్ల నిర్లక్ష్యంగా భావించి యిక ముందు మీకు మాట్లాడే అవకాశం యివ్వకుండా చర్య తీసుకుంటాను. అన్నారు

శ్రీ విఠలరావు మరికొందరితో పాటు వాకౌట్ జరుపుతూ యీ హెచ్చరింపులకు మెత్తపడలేము అన్నారు.

హైద్రాబాదుజిల్లా జాయింట్ కలెక్టరు శ్రీ నరసింగరావ్ బహుమతి బాండ్లను మునుపటి హైద్రాబాదు రాష్ట్ర మాజీ ప్రధాని మహారాజా సర్ కిషన్ ప్రసాద్ మనుమడు శ్రీ శ్రీ కృష్ణ ప్రసాద్ కు అమ్మారు. ఆయన 15 వేల రూపాయలు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు. బహుమతి బాండ్లలో పెట్టులకి పెట్టారు.

విభేదాల పరిష్కారానికి సభ్యతా విధానం

ఇండోపాక్ సాంస్కృతిక సమావేశములో శ్రీ నెహ్రూ ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 31

దేశాల మధ్య విభేదాలు పరిష్కరణలో ప్రత్యక్ష విప్లవోపాయ వైఖరికాక సభ్యతా పూర్వకమైన పరోక్ష వైఖరి నవలంబించాల్సిన అవసరాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ ఈవేళ భారత-పాకిస్తాన్ సాంస్కృతిక సమావేశానికి ప్రారంభోత్సవముచేస్తూ ఉద్ఘాటించారు.

చరిత్రలో వచ్చిన అపూర్వ మార్పులవల్ల భారత-పాకిస్తాన్ల మధ్య అనేక సమస్యలు, విభేదాలు ఉత్పన్నమయ్యాయి. ఈ సమస్యల పరిష్కారానికి సభ్యతా పూర్వకమైన పరోక్ష వైఖరి నవలంబించడము ఎంతో అవసరము అని శ్రీ నెహ్రూ అన్నారు.

ఈ సమావేశాలను ప్రారంభించడాన్ని నే సంగీకరించడానికి అనేక కారణాలున్నాయి. భారత పాకిస్తాన్ల మధ్య సన్నిహిత సంబంధాన్ని, సహకారాన్ని పెంపొందించడానికి సహాయ పడటం వీటిలో ప్రధానమైన కారణం.

ఇప్పుడున్న అవాంఛనీయ పరిస్థితులన్నీ దేశ విభజనానంతరం ఉత్పన్నమైనవే. ఈ విషయాలన్నిటిని ప్రస్తుతం మనం ప్రస్తావించ నవసరంలేదు నేరుగా ఎందుకు చెపుతున్నానంటే భౌగోళికంగా, చారిత్రకంగా, సాంస్కృతికంగా, భాషా విషయకంగా ఇంకా అనేక విధాలా భారత పాకిస్తాన్ల మధ్య సాన్నిహిత్యముందనే నమ్మకత మనం మరువకూడదు

మనకు ఆగ్రహం కలిగినప్పుడు, ఒకళ్ళు ఒకళ్ళు కేకలు వేసుకునేప్పుడు రెండుదేశాల మధ్యనున్న భౌతిక, భౌగోళిక, చారిత్రక సంబంధాలను మరిచిపోకూడదు. మన మధ్యనున్న ఈ విభేదాలను పరిష్కరించుకోవడమెలా? ఈ సమావేశం మన సమస్యలను పరిష్కరించలేదు. కాకపోతే రెండుదేశాల మధ్య మైత్రిని పెంపొందించవచ్చు మనం ఏ విషయాన్ని గురించి ఆలోచించేప్పుడైనా అది ప్రస్తుత పరిస్థితులను మనలో పెట్టుకొని చేసే ఆలోచనగా వుండాలి. ఆ విధంగా ఆలోచించనివారు ప్రస్తుత కాలంలో జీవించడం లేదన్నమాట. ఈ శాస్త్రీయ సాంకేతిక యుగంలో సంస్కృతిని గూర్చి సంకుచితంగా ఆలోచించకూడదు అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

ఆయన ప్రస్తుత యుగం శాస్త్రీయ, ఆధ్యాత్మిక యుగం కాని రాజకీయ, మత యుగం కాదని విశేషభావనే చెప్పిన మాటలో ఎంతో సత్యముందన్నారు.

మూడు రోజులపాటు జరిగే ఈ సమావేశాలకు పాకిస్తాన్ నుండి దాదాపు 40 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో రచయితలు, కవులు చరిత్ర కారులు, చిత్రకారులు, కళాకారులు, పరిశోధకులు, సాహితీవేత్తలు మొదలైనవారున్నారు.

ఈవేళ మాట్లాడిన వారిలో ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ హుమాయున్ కబీర్, మనదేశంలో పాకిస్తాన్ రాయబారి ఎ. కె. బ్రోహి, పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు డాక్టర్ ఖురేషి, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి హుమాయూన్ కబీర్ ప్రభృతులున్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళిక

ప్రారంభం కానున్న సందర్భంగా ఏప్రిల్ 1 న, 2 న నగరములో ఈ క్రింది కార్యక్రమం జరుగుతుంది: ఏప్రిల్ 1:- పబ్లిక్ గార్డెన్స్‌లో(నైనీస్ గార్డెన్) 6-30 లకు సినిమాప్రదర్శనం 8-00 తొలి బృందంచే బుర్రకథ. 2 న ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో 6-30 లకు సినిమా ప్రదర్శనం.

ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ నియామకం సమస్య

అసెంబ్లీలో వాద వివాదాలు

హైదరాబాదు, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సర్దార్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వ్రాసిన ఒక ఉత్తరాన్ని విద్యామంత్రి నిన్న శాసనసభలో చదివినప్పుడు సభలో ఉద్రిక్తత ఏర్పడింది. ఆ ఉత్తరంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్‌గా తన కుమారుని నియమించ వలసినదిగా ఉపరాష్ట్రపతి గవర్నర్‌ను వత్తిడిచేశారనే ఆరోపణను శ్రీ సర్దార్ ఖండించారు.

"శ్రీ కె. వి. గోపాలస్వామి వైస్ ఛాన్సలర్‌గా నియమించాలని దాదాపు నిర్ణయమైన తర్వాత తన కుమారునే వైస్-ఛాన్సలర్‌గా నియమించాలని ఉపరాష్ట్రపతి టెలిఫోన్ ద్వారా కోరడం గవర్నర్ మళ్ళీ కొత్తజాబితాకోసం ఆదేశించారు" అంటూ ప్రతిపక్ష నాయకుడు ఈ ఆరోపణలతో తన పేరును జత పరచడం బాగాలేదని శ్రీ సర్దార్ తన ఉత్తరంలో పేర్కొన్నారు.

వెన్నెంటనే శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య లేచి "ఉపరాష్ట్రపతి టెలిఫోన్ ద్వారా సంభాషించారని నేననలేదు. నేనన్నదేమంటే వైస్ ఛాన్సలర్‌గా కె. వి. గోపాలస్వామి నియామకం జరిగినతర్వాత గవర్నర్ తిరిగి కొత్త జాబితాను కోరారనిమాత్రమే" అన్నారు.

గవర్నర్ ఉత్తరంలో ఇంకా ఇలా ఉంది.

"వైస్‌ఛాన్సలర్ నియామకానికి సెలక్షన్ కమిటీ సిఫార్సుచేసిన మూడు పేర్లు మార్చి 18 న విద్యామంత్రికి తెలియజేయబడ్డాయి. ఇందులో ఒక పేరును సిఫార్సుచేస్తూ విద్యామంత్రి నాకు ఉత్తరం రాశారు. కాని ప్రభుత్వ సిఫార్సును నేను ఆమోదించలేక పోయాను. అందువల్ల కొత్తగా మరో మూడుపేర్లను సిఫార్సు చేయవలసినదిగా సెలక్షన్ కమిటీ అధ్యక్షునకు ఉత్తరం వ్రాశాను."

శ్రీ సుందరయ్య మాట్లాడుతూ "ఈ విషయంలో ప్రభుత్వం గవర్నరుకు సలహా ఇచ్చిన సంగతి సభలో చెప్పకుండా మరుగుపర్చారు. విశ్వవిద్యాలయాల చట్టం ఈ విధంగా సలహా నివ్వడాన్ని అనుమతించదు. ఇంత జరిగినప్పటికి ముఖ్యమంత్రి ఈ సిఫార్సుల విషయంలో తమకేమీ తెలియదని, ఈ నియామకం వైస్ ఛాన్సలర్ వ్యక్తిగత యోగ్యత అని ప్రకటించి సభను తప్పుదారి పట్టించారు అని విమర్శించారు.

విద్యామంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎటువంటి వత్తిడినీ చేయలేదు. గవర్నర్ ఈ విషయంలో తన ఇష్టమొచ్చిన వారితో సంప్రదించవచ్చునన్నారు.

ముఖ్యమంత్రి: గవర్నర్ శ్రీ సుందరయ్యనుకూడా సంప్రదించవచ్చు.

స్పీకర్: ఇదంతా గవర్నర్ ఇష్టాఇష్టాలపై ఆధారపడి వుంటుంది. గవర్నర్ ఎవ్వరిని సంప్రదించకూడదంటూ విశ్వ విద్యాలయ చట్టంలో నిబంధనేమీ లేదు

ఈ విషయంలో ప్రభుత్వానికి ఏమీ సంబంధం లేదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ సుందరయ్య: ప్రభుత్వంలో ఒక భాగమైన విద్యామంత్రి సంప్రదించబడినప్పుడు ఆ విషయం ప్రభుత్వానికి తెలియకుండా ఉండదు. ముఖ్యమంత్రి తప్పుడు ప్రకటన చేశారు.

ముఖ్యమంత్రి. నేను దీనికి అక్షేపణ తెలుపుతున్నాను. నేనెప్పుడూ తప్పుడు ప్రకటనలేమీ చేయలేదు. ఏమిటి దంతా? విద్యామంత్రి ప్రొఫెసర్ హోదాలో సంప్రదించబడి వుండవచ్చు".

జరుగుతున్న సంవత్సరములో పంటలు బాగా పండే సూచనలు

వ్యవసాయ రంగములో అభివృద్ధి: వ్యవసాయశాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 31

1958-59 లో పంటలుఎంతబాగా పండాయో (ఆ సంవత్సరం ఆహారోత్పత్తి అపూర్వస్థాయిని అందుకొన్నది 7 కోట్ల 55 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండాయి.) జరుగుతున్న సంవత్సరంలో కూడా పంటలు అంతబాగానూ పండే సూచనలు కన్పిస్తున్నాయని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ వార్షిక నివేదిక వెల్లడించింది. ఖరీఫ్‌పంటల దిగుబడి నిరుటికంటే బాగా ఎక్కువగా ఉంటుందనీ, రాబీ పంటలు సంతృప్తికరముగా ఉంటాయనీ కూడా ఇందులో వివరించబడింది. వాతావరణపరిస్థితులుఅనుకూలముగా లేకపోవడంవల్ల ఈ సీజనులో జనుము ఉత్పత్తి నిరుటికంటే సుమారు 12 శాతం తక్కువగాఉంటుందని అంచనా వేయబడింది. పత్తిపంట సంతృప్తికరముగాపండేసూచనలు కన్పిస్తున్నాయి. కాని నూనె విత్తుల పంట అంతబాగుండేట్టు కన్పించలేదు. నిరుటికంటే ఈ ఏడు రెపుకు ఉత్పత్తి అధికముగా ఉంటుంది.

జరుగుతున్నసీజను మొదట్లో, అనావృష్టివల్ల ఆంధ్రప్రదేశ్, మయిసూరు, గుజరాత్, మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాలలోను, వరదలు అతివృష్టివల్ల ఒరిస్సా, పంజాబు, యు. పి లలోని కొన్ని ప్రాంతాలలోను పైర్లు దెబ్బతిన్నాయి. కాని గత కొలది మాసాలుగా వాతావరణ పరిస్థితులు అనుకూలముగానే ఉన్నాయి.

1959-60 లో వ్యవసాయోత్పత్తి సూచిక 1955-56లో కంటే సుమారు 8.9 శాతం అధికముగాఉంది అయితే వాతావరణపరిస్థితులుప్రతికూలముగా ఉండడంవల్ల 1959-60 లో వ్యవసాయోత్పత్తి అంతకుముందుసంవత్సరంలో కంటేతగ్గింది అంతక్రితంసంవత్సరంలో వ్యవసాయోత్పత్తి సూచి 182.8ఉంటే 1959-60 లో అది 8.9 శాతం తగ్గి 127.2 అయింది

వ్యవసాయాభివృద్ధి

దేశంలోకొన్నిచోట్ల ఈ బాధలు ఏర్పడ్డా జరుగుతున్న సంవత్సరంలో వ్యవసాయోత్పత్తి హెచ్చుగుండే అవకాశం కన్పిస్తున్నదంటే, అందుకు ముఖ్యకారణం ద్వితీయ ప్రణాళికక్రిందవ్యవసాయరంగంలో సాధించిన అభివృద్ధే 1960 - 61 లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 49.93 కోట్ల ఆర్థిక సహాయాన్ని బడ్జెటులో కేటాయించడం జరిగింది

ఇరిగేషను సౌకర్యాలు

మైనరు ఇరిగేషను పథకాల నిర్మాణము త్వరిత పద్ధతిలో సాగుటకు కోసము, 1960-61లో మైనరు ఇరిగేషను క్రింద కేటాయింపును రు. 21.94 కోట్లనుండి రు. 27.94కోట్లకు పెంచారు ద్వితీయ ప్రణాళిక క్రింద జరుగుతున్న 90లక్షల ఎకరాలకు మైనరు ఇరిగేషను సౌకర్యాలు కల్పించాలన్నలక్ష్యం పూర్తిగా నెరవేరుతుంది.

మేలిరకం విత్తనాలు

ద్వితీయ ప్రణాళిక క్రింద 4.928 విత్తనాల ఉత్పత్తి క్షేత్రాలను నెలకొల్పాలని లక్ష్యించగా, సుమారు 4,010 క్షేత్రాలను ప్రణాళిక అంతం వాటికి నెలకొల్పడము జరుగుతుంది. దేశవ్యాప్తముగా మేలిరకము విత్తనాల ఉత్పత్తికి పంపకాన్ని సాగించే నిమిత్తము, మేలిరకము విత్తనాల కార్పొరేషను ఒకటి ఏర్పాటు చేయాలని సంకల్పించారు

ఎరువులు, రసాయనిక ఎరువులు

1960-61లో రసాయనిక ఎరువులకు గిరాకీ 28 లక్షల టన్నులు ఉండగా, సప్లయిలు ఇందులో సుమారు 48శాతముకంటె మించవని అంచనా. విదేశీ ద్రవ్యపు కొరతవల్ల తగినంత ఎరువులు ఎగుమతి చేయడానికి వీలు లేక పోయింది.

పట్టణ ప్రాంతాలలో నిరుడు 24 లక్షల టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తి కాగా ప్రస్తుత సంవత్సరములో ఉత్పత్తి 27 లక్షల టన్నులు ఉంటుందని అంచనా. 1478జాతీయ విస్తరణ, సమాజాభివృద్ధి బ్లాకులలోను 830 పెద్ద పంచాయతీలలోని కంపోస్టు ఉత్పత్తి చేయబడుతుంది 1959-60 లో 70 లక్షల ఎకరాలలో పచ్చి ఎరువు వేయగా, 1960-61లో 1.5 లక్షల ఎకరాలలో పచ్చి ఎరువు వేయడము జరిగిందని అంచనా.

సమగ్ర వ్యవసాయ కార్యక్రమం

సమగ్ర వ్యవసాయ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్, బీహార్, యు. పి. పంజాబు, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మదరాసు రాష్ట్రాలలో 7 జిల్లాలలో మొదట అమలు జరుపవలసివారు 1960 ఖరీఫ్ రుతువులో మదరాసులో తంజావూర్ జిల్లాలోను జరుగుతున్న రాబీ రుతువులో ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి జిల్లాలోను, బీహార్‌లో పాహాబాద్ జిల్లాలోను, రాజస్థాన్‌లో పాలీజిల్లాలోను ఈ కార్యక్రమము ప్రారంభించబడింది.

వాణిజ్య పంటలు

మేలిరకం విత్తనాలు; ఎరువుల పంపకము, మైనరు ఇరిగేషనుపొకర్యాల విస్తరణ మొదలైన చర్యలద్వారా వాణిజ్య పంటలను అభివృద్ధి పరచడానికి కృషి సాగించబడింది. అదనముగా 1.78 లక్షల ఎకరాలలో తీగ మామిళ్ళు వేశారు.

వృక్ష సంరక్షణ

వృక్ష సంరక్షణ డైరెక్టరేటువారు రాష్ట్రాలకు కేంద్ర పాలిత ప్రాంతాలకు తెగుళ్ళను వ్యాధులను అరికట్టడములో యథాపూర్వముగా సాంకేతిక సహాయము, సామగ్రి, క్రిమిసంహారకౌషధాలు సిబ్బందిని ఇచ్చి తోడ్పడుతూ వచ్చారు.

విస్తరణ, సమాచారం

పరిశోధనా ఫలితాలను విస్తరణ కార్యకర్తలకు, రైతులకు అందజేయగలంతకై, విస్తరణ శాఖలను బాగా పెంపొందించారు. 1960 అక్టోబరు వరకు సుమారు 50,000 మంది గ్రామ సేవకులు అవసరం కాగా, సుమారు 42,000 మందికి ఇదివరకే శిక్షణ యివ్వడం జరిగింది. 10.4 వేలమంది గ్రామ సేవికలు అవసరం కాగా, ఇంతవరకు 2.7 వేల మంది గ్రామసేవికలకు శిక్షణ యిచ్చారు. 87 లక్షల సమాచార పుస్తక ప్రతులు గ్రామ సేవకులకు రైతులకు మొదలైన వారికి సమీక్షా కాలంలో పంపకం చేయడం జరిగింది.

పశు పోషణ

275 కీలక గ్రామశాఖలు, 72 విస్తరణ కేంద్రాలు నెలకొల్పడం లక్ష్యం కాగా, 237 శాఖలు, 67 కేంద్రాలు నెలకొల్పడం జరిగింది. 81.2 వేల మేలిరకం దూడలను పెంచాలన్నది ఉద్దేశ్యంకాగా, 22.5 వేల మేలిరకం దూడలను పెంచడం జరిగింది. 21 ప్రభుత్వ క్షేత్రాలు 75 సమూహ పశుక్షేత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. 33 గోసదనాలు నెలకొల్పాలని, 243 గోదాంలో అభివృద్ధిపరచాలని, ద్వితీయ ప్రణాళిక క్రింద పెట్టుకొన్న లక్ష్యం పూర్తిగా నెరవేరుతుంది.

పాడి పరిశ్రమ

పాడి పరిశ్రమ, పాల సరఫరా విషయంలో ఎంతో ప్రగతి సాధించబడింది. మద్రాసు, ఢిల్లీ, బొంబాయి పాల సరఫరా పథకాలు అలా ఉండగా, మరో 18 పెద్ద నగరాలలోను పట్టణాలలోను పాల సరఫరా పథకాలను అమలు జరుపడానికి కృషి జరుగుతోంది

కోళ్లు, పందులు

ద్వితీయ ప్రణాళిక క్రింద నెలకొల్పదలచిన 5 ప్రాంతీయ కోళ్ల కేంద్రాలు ఏర్పాటైనాయి ఈ ప్రణాళిక క్రింద మొత్తం 288 కోళ్ళ విస్తరణ-అభివృద్ధి బ్లాకులు ఏర్పాటు అవుతాయి, 18 పందుల పెంపకం కేంద్రాలు. 27 పందుల అభివృద్ధి బ్లాకులు ఏర్పాటైనాయి.

మత్స్య పరిశ్రమ

మత్స్యపరిశ్రమను పెంపొందించడానికి నిరంతరాయంగా కృషి జరుగుతోంది. ఆహార వ్యవసాయ సంస్థ, సాంకేతికసహకారసంస్థ, ఇండో నార్వేజియన్ భాగాంధేసను ఈ కార్యక్రమాలకు సహాయం అందచేస్తున్నాయి.

అటవీ, భూసార సంరక్షణ

అటవీ సంరక్షణ విషయంలో ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలు చాలవరకు నెరవేరుతాయి. భూసార సంరక్షణ విషయంలో 11.76 లక్షల ఎకరాల భూమికి ఉపయోగపడే 200పథకాలు అమలు జరుపడానికి కృషి జరుగుతోంది.

విక్రయం

ఎగుమతికి ముందుకొన్న పరుకుల విషయంలో ఆగ్మార్కు గ్రేడింగు, స్వదేశంలో వాడుక నిమిత్తం ఉద్దేశించిన మరికొన్ని వస్తువుల విషయంలో గ్రేడింగు అమలు జరుగుతున్నాయి. క్రమబద్ధమైన మార్కెట్ల సంఖ్య 7018 పెరిగింది.

భూమి సంస్కరణలు

వ్యవసాయంలో దళారులను యించుమించు పూర్తిగా రద్దుచేయడం జరిగింది. వీరి సుమారు రు.164కోట్లు పరిహారంకింద చెల్లించారు. సమీక్షా కాలంలో కేరళ, ఒరిస్సా, మణిపూర్ త్రిపురాలలో సమగ్రమైన కవులుదారీ సంస్కరణ శాసనాలు అమలు జరుపబడ్డాయి. ఆంధ్ర, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, యు.పి. ఢిల్లీ, మణిపూర్, త్రిపురాలలో గరిష్ఠ కమతాల బిల్లులు శాసనం చేయబడ్డాయి.

పరిశోధన

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి వ్యవసాయం, పశుపోషణ మొదలైనవాటికిసంబంధించి,రు.97.15 లక్షల ఖర్చుతోకూడిన 177 పరిశోధనా పథకాలను మంజూరుచేసింది.

ద్వితీయ ప్రణాళికా కాలంలో 6,500 మంది వ్యవసాయ శాస్త్ర పట్టభద్రులను, 8 00 మంది పశు వైద్య పట్టభద్రులను తర్ఫీదు చేయాలనే లక్ష్యం నెరవేరుతుంది.

డీన్ రస్క్ విలేఖరుల గోష్ఠి

న్యూఢిల్లీ, మార్చి 31

శ్రీ నెహ్రూతో తమసంభాషణలు ఎంతో ప్రయోజనకారి కాగలవని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ నిన్న పత్రికా సమావేశంలో అన్నారు.

లావోస్, కాంగో సమస్యలపై చర్చలు జరిగాయని ఆయన తెల్పారు.

లావోస్ సమస్యపై ఇప్పుడు జరగాల్సింది బ్రిటి

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

ఆదివారం, ఏప్రిల్ 2

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 అమరవాణి, 7-30 గోవిందరావ్ దంతాలే, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్చ్ ట్యూన్స్, 8-35 సుబ్బ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు, 9-00 "ఐస్పాంశెలియే" పిల్లలకు, 9-30 ఆంగ్ల కార్యక్రమం, 10-00 ప్రసారసమాప్తి.

మ: 12-30 చిత్రజగత్, 1-00 రంగవల్లి, 1-45 విరామ సంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రాదేశిక్ సుగంసంగీత్ 2-10 ఉ. వా., 2-20 బాలవినోదం, 3-00 వరవిక్రయం నాటిక, 4-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి," 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 నాటిక (ఉర్దూ), 8-00 చిత్రసీమ, 8-30 గోవిందరావు దంతాలే: ఖయాల్ థైథైవంతి, 9-00 అం-వా, 9-15 ఉ-వా; 9-30 ఢిల్లీనుండిరేలే, 9-45 ఈస్టర్ సండే ప్రసంగము, 9-55 విరామ సంగీతం, 10-00 గోవిందరావ్ దంతాలే, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 కర్ణాటక గాత్ర సంగీతం, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-10 శాస్త్రీయసంగీత్, 2-20 హైదరాబాద్ ఎ వలె, 4-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ 4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 కర్ణాటక గాత్ర సంగీతము, 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 అ. వా, 9-15 రాగలక్షణం: ఆనంద భైరవి, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని: 7-00 తె-వా, 7-15 "అమరవాణి" సంస్కృత కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే), 7-30 త్యాగరాజ కృతి సమామ్నాయం: రేవతీరత్న స్వామి 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 పాల వెల్లి 9-00 ప్రసార సమాప్తి.

హుజూర్‌నగర్, దేవరకొండ బ్లాకులు

పదేసివేలు అదనముగా మంజూరి

నల్లగొండ, మార్చి 31

నల్లగొండజిల్లా హుజూరునగర్, దేవరకొండ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బ్లాక్‌లకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకగ్రాంటుక్రింద విడివిడిగా రు. 10 వేలు అదనపు నిధులుగా మంజూరుచేసింది. ఈరెండుబ్లాకులలో ఒక్కొక్కదానియందు 80 వేలు జనసంఖ్య వున్నది. తక్కువజనాభాగల మిగిలినబ్లాకుల మాదిరి స్థాయి అభివృద్ధిని సాధించవలాని యీబ్లాకు ప్రాంతాలు అభివృద్ధిచెందడానికి యీ అదనపు మంజూరి ఉద్దేశించబడింది. రవాణాసౌకర్యాల అభివృద్ధికి, విద్య, ఆరోగ్య గ్రామీణ పారిశుధ్య కార్యక్రమాలనిమిత్తం యీడబ్బు వినియోగించబడుతుంది.

లోక్‌సహాయసేవ శిక్షణశిబిరం

లోక్ సహాయసేవ శిక్షణశిబిరం ఏప్రిల్ 1వ తేదీనుంచి 30వ తేదీవరకు హుజూర్‌నగర్‌లో నిర్వహించబడుతుంది. ఈశిబిరంలోశిక్షణపొందడానికి సుమారు 5 వందలమందిని చేర్చుకొంటారని తెలుస్తున్నది.

శిక్షణయిచ్చేకాలంలో పంచవర్ష పరిణామాలనుగురించి ఉపన్యాసాలు, ఫిల్మ్‌ప్రదర్శనాలుజిల్లాపౌరసంబంధాల యూనిట్ యేర్పాటుచేస్తుంది.——

ఆంధ్ర కళాపరిషత్ - ఉగాది ఉత్సవాలు

కాకినాడ, మార్చి 31

ప్లవ ఉగాది పర్వదినం ఉదయము, కాకినాడ ఆంధ్ర కళా పరిషత్తు వారు తిలక్ వీధిలోని తమ కార్యాలయంలో ఉగాది పూజలు, సరస్వతీ దళావరణ ప్రార్థనలతో గానించి ఉగాది పచ్చడి పంచిపెట్టారు. పిమ్మట పరిషత్ సభ్యులకు మహిళలకు ప్లవ సంవత్సర పంచాంగ శ్రవణం జరిగింది.

సాయంకాలం ఇంధనవారివీధిలోని పరిషత్ సభ్యులయిన శ్రీ శరచ్చార్ధి గౌరయ్య భవనమందు "కవితాగోష్ఠి" నిర్వహించారు. గోష్ఠిని ప్రారంభించే ముందు, శ్రీ సామవేదం శ్రీరామ మూర్తిచే పంచాంగ శ్రవణం గావింపబడింది. విశ్వావ్ పాలెపు వేంకటరత్నముచే ప్రార్థన, పరిషత్ ప్రధానకార్యదర్శి రమణశ్రీచే ఉగాది ఉత్సవ కార్యక్రమ వివరాలు, కవితా గోష్ఠి పరిచయం గావింపబడ్డవి.

"విమర్శ కాగోపర" శ్రీబండారు తమ్మయ్య గోష్ఠికి అధ్యక్షత వహించారు. పద్య గద్య గేయాత్మకాలైన ప్లవ సంవత్సర ప్రశంసాచర్చలలో పలువురు కవులు పండితులు పాల్గొన్నారు. తమరచలనుచదివివినిపించారు శ్రీ ఉప్పాడ రాజారావు శ్రీ నల్లారెడ్డి నాయుడు, పాలెపు వేంకటరత్నం, డిప్యూటీ తహశీల్దారు శ్రీ నూతికట్టుకోటయ్య, శ్రీ సామవేదం శ్రీ రామమూర్తి, శ్రీ జి. తె. శామ్యూయెల్, శ్రీ మల్లాది శామేశ్వరరావు, రమణశ్రీగోష్ఠిలో పాల్గొన్నారు.——

కాంగ్రెసు శాసన సభా పార్టీలో యిద్దరు సభ్యుల చేరిక

హైద్రాబాదు, మార్చి 31

స్వతంత్ర సభ్యుడు శ్రీ కె. జగన్ మోహనరెడ్డి ప్రజాపార్టీ సభ్యుడు శ్రీ ఎస్. కె. పి. వి. కృష్ణారావారం రాష్ట్ర శాసన సభ కాంగ్రెసుపార్టీలో చేర్చుకొనుటకు కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తన ఆమోదాన్ని తెలిపిందని రాష్ట్ర శాసనసభ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ వి. వి. రాజేశ్వరరావు ప్రకటించారు. ఈ యిద్దరు సభ్యులను చేర్చుకొనుటకు ప్రథమంలో పార్టీసిఫార్సు చేసింది.——

అంటరాని తనాన్ని రూపుమాపడంలో ఉత్తమకృషి జరిపిన గ్రామానికి బహుమతి

అహ్మదాబాద్, మార్చి 31

1960-61 లో అంటరాని తనాన్ని రూపుమాపే కార్యక్రమం ఉత్తమంగా నిర్వహించినందుకు వెయ్యిరూపాయల ప్రథమ బహుమతి జిల్లా స్థాయిలో ఖాస్తా అను గ్రామానికి ఇవ్వాలని నిశ్చయించబడింది.

మ: 12-30 డి. పంకజ, 1-00 లలిత సంగీతం, 1-30 టి. ఎస్. రాజరత్నంపిళ్ళై: నాదస్వరం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-00 వరవిక్రయమునాటిక రచన: కాళ్ళకూరి నారాయణరావు రేడియో అనుసరణ: బంగారకనకలింగేశ్వరరావు, 4-30 ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 డ్యాక్యుమెంటరిచిత్రాల సమీక్ష 7-40 లలిత సంగీతం, 8-00 కోకా సత్యవతి: వీణ, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం, 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 ఈస్టర్ సండే ప్రసంగము, 9-55 విరామ సంగీతం, 10-00 ఎస్. ఆర్. జానకిరామన్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సమితిపై బాధ్యతా రహిత విమర్శ

దాగ్ హామర్షెల్డు జవాబు

ఐక్యరాజ్య సమితి, మార్చి 31

కాంగోలోని సమితి కార్యకలాపాలపై జరుగుతున్న, బాధ్యతా రహిత, విమర్శలకు సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు నిన్న జవాబిచ్చారు.

సమితి అదుపులో లేని కొన్ని శక్తులు కాంగోలో విషమ పరిస్థితిని సృష్టిస్తున్నాయని, ప్రస్తుతం వాటిని జయించడం "కష్టమని" ఆయన సర్వసభ్య సమావేశంలో చెప్పారు.

కాంగోలోని పరిస్థితిపై నిన్న మధ్యాహ్నం చర్చ కొనసాగిన వెంటనే హామర్షెల్డు సమాధానమిచ్చారు.

గత వారంలో చర్చ ప్రారంభమైనప్పుడు రష్యా ప్రతినిధి గ్రోమికో సమితి కార్యదర్శిని "హంతకుడు" అని విమర్శించారు.——

మురికివాడల నిర్మూలనకు 70 వేలు ఋణం

కర్నూలు మున్సిపాల్టీ అభ్యర్థన

కర్నూలు, మార్చి 31

కర్నూలు పట్టణంలోని మురికి పేటలలో నివసిస్తున్న హరిజనులకు వసతులు కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వ నిధినుండి దాదాపు రు. 70 వేలు యివ్వాలని పట్టణ కాంగ్రెసు కార్యదర్శి పురపాలకసంఘ సభ్యుడు శ్రీ యం. హుసేనప్ప గత 24 న జరిగిన కౌన్సిల్‌లో ప్రతిపాదించిన తీర్మానము ప్రకారము స్థానిక మున్సిపల్ కౌన్సిలు ఆంధ్రప్రభుత్వాన్ని కోరింది. శ్రీ హుసేనప్ప ఇదివరలో పి. డబ్ల్యు. డి: ప్రణాళిక మంత్రులు కర్నూలుకు వచ్చిన సందర్భంలో క్రింది విధంగా సమర్పించిన వినతి పత్రము మేరకు మున్సిపల్ కౌన్సిలులో ఈ తీర్మానం ప్రతిపాదించబడినది.

"కర్నూలు పట్టణంలో దాదాపు రెండువేల కుటుంబాలు పట్టణంలోని ముఖ్యమైన ప్రదేశాలలో గుడిసెలు వేసుకొని ఆవారోగ్యమును కలుగజేయడమేగాక దాదాపు 17 మురికి పేటలుగలవు. కాబట్టి "సి" క్యాంపు దగ్గర నూరుఎకరాల భూమినిచ్చి పేదవారికి గృహాలను నిర్మించేందుకు కృషి సల్పవచ్చునని ప్రభుత్వపు ఉత్తర్వులో కూడా వున్నది. మరియు కర్నూలులో రాజధానివుండిపోయినతర్వాత కూడా మంచి నీటి సరఫరాలో మాత్రము చాల అధ్వాన్నంగా వున్నది. మురికి కాలువలను గురించి చెప్ప నవసరములేదు. విద్యుచ్ఛక్తి దీపాల సరఫరా, పాత కొండ్ల మలినము శుభ్రపరుచుటలో పురపాలకసంఘము తగినంత ఆర్థికస్థోమత లేనందువల్ల పైపనులను చేయలేకపోతున్నది.

కాబట్టి ప్రభుత్వము వెంటనే పేదలు నివసించేందుకు కనీసము స్థలాన్ని కేటాయించాలని" కోరాడు. గత 24న కర్నూలు పురపాలకసంఘ సాధారణ, అత్యవసర సమావేశాలు శ్రీ మహబూబ్ అలీఖాన్ అధ్యక్షతన సామరస్యంగా జరిగినవి. ఇదివరలో కౌన్సిలర్లలో ఏర్పడినతగాదాలు సమసిపోయినట్లు కనబడుచున్నది. ప్రతిపక్ష వర్గం నుండి కొంతమంది అధ్యక్షునితో ఏకమైనట్లుకూడా తెలిసింది.

(స్వ. వి)——

లండన్‌లో టాగూర్ నివసించిన గృహం

లండన్, మార్చి 31

భారతీయ కవి, నాటక రచయిత రవీంద్రనాథ్ టాగూర్ స్మారకార్థం ఆయన యిక్కడ నివసించిన గృహములో ఒక ఫలకాన్ని నెలకొల్పనిశ్చయించినట్లు లండన్ కౌంటీ కౌన్సిల్ నిన్న ప్రకటించింది.

ఫలకంలో యీ క్రింది విధముగా పేర్కొన బడుతుంది! "లండన్ కౌన్సిల్ రవీంద్రనాథ్ టాగూర్ 1861-1941 భారతీయ కవి, నాటక రచయిత; ఆయన 1912లో నివసించారు." ఈ సంవత్సరములో జరిగే టాగూర్ శత జయంత్యుత్సవాల సందర్భములో కార్యక్రమాలు నిర్వహించడానికి కౌన్సిల్ ఏర్పాట్లను త్వరితముగా పూర్తిచేస్తున్నది.——

ప్రభుత్వోద్యోగులకు ఇళ్ళ నిర్మాణానికి అడ్వాన్సులు

న్యూఢిల్లీ, మార్చి 31

నెలకు రు. 200 లకు తక్కువ జీతంగల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇళ్ళ నిర్మాణానికిగాను రు. 4800 లకు మించకుండా అడ్వాన్సులు మంజూరు చేసేందుకు ప్రభుత్వశాఖల అధిపతులకు భారతప్రభుత్వం అధికారమిచ్చింది. రెండవ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సులపై యీ నిర్ణయం తీసుకోబడింది.

వడ్డీతో సహా యీ అడ్వాన్సు మొత్తంలో కొంతభాగాన్ని నెలసరి వాయిదాలలో ఉద్యోగి జీతంలోంచి, మిగిలిన భాగాన్ని ఆ ఉద్యోగి ఉద్యోగ విరమణ చేయడానికి ముందు, ఆయన గ్రాట్యుయిటీలోంచి రాబట్టుకుంటారు.

నగర వార్తలు

ఉద్యోగుల రాష్ట్ర భీమాపథకం

ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం క్రింద రాష్ట్రంలో గడచిన ఫిబ్రవరిన 1080 మంది నమోదయ్యారు. జ్వర సరుపాయానికి రు. 55688 లు, జ్వర సదుపాయం పొడిగింపునకు రు. 1877 లు ప్రసూతి సౌకర్యాలకు రు. 7,167 లు చెల్లించటం జరిగింది. ఈనెలలో 899 ప్రమాదాలు జరిగాయని వార్తలు వచ్చాయి శాశ్వత దుర్బలుల సహాయక పథకంక్రింద రు. 1414 లు చెల్లించబడ్డాయి

ఉద్యోగుల రాష్ట్ర భీమా చట్టం 4, 5 విభాగాలు ప్రస్తుతం హైదరాబాదు, వరంగల్లు సిర్పూరు-కాగజ్‌నగర్, విజయవాడ, ఏలూరు, గుంటూరు, మంగళగిరి, విశాఖపట్నం నెల్లిమర్ల, చిట్టివలస, కాకినాడ, ఆదోని పట్టణాలలో అమలుపరచబడుతూ వున్నాయి.

పిల్లానాలో లారీక్రిందపడి బాలిక మృతి

నిన్న సాయంత్రం పిల్ఖానాలోని దా॥ రంగారావారి ఆస్పత్రి దగ్గర తటస్థించిన ఘోరమైనరోడ్డు ప్రమాదంలో స్థానికవర్తకుడొకనిపిల్ల వేగంగావస్తున్న లారీక్రిందపడి అసువులుబాసింది. ఈ ప్రాంతంలో యిదివరకు యీమాదిరి ప్రమాదాలు జరిగినందున ప్రమాదాలకు ఆటపట్టుగా రూపొందిందని భావించబడుచున్నది. లారీడ్రైవరును పోలీసులు నిర్బంధించి తర్వాత బెయిలుమీద వదిలినారు.

అఫ్‌జల్‌గంజ్ మండల కాంగ్రెసు

అఫ్జల్‌గంజ్ మండల కాంగ్రెసు సంఘకార్యవర్గమునకు గత నెల 27 న జరిగినఎన్నికలలో శ్రీచంద్రభాన్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. శ్రీయుతులు వి. కాల్‌రాజ్ గుప్త, వి. మనోహరశాస్త్రి, ఆలరాజయ్యగార్లు ఉపాధ్యక్షకార్యదర్శి కోశాధికారులుగా ఎన్నికైనారు. శ్రీసర్దార్ చమన్‌సింగ్ ఎన్నికలను జరిపారు.

నీటి సరఫరాకు ఆటంకం

బాగాబజారులో నీటి గొట్టాల మరమ్మతు నిమిత్తం క్రింద పేర్కొన్న ప్రాంతాలకు 3-4-61 వ తేదీ ఉ. 9 గంటల తరువాత నీటి సరఫరా ఆపుచేస్తారు. మరునాడు ఉ. 5 గంటల మంచి యథావిధిగా నీరు అందుతుంది. తనుక 8 వ తేదీ న ప్రజలు ముందుగా నీరు నిల్వచేసుకోవలసి వున్నది. నీరు అందని ప్రాంతాలు:-

1. గోల్కొండ ప్రాంతం, 2. మక్కీ దర్వాజా, 3. లంగర్‌హౌస్ ప్రాంతం, 4. మొహమది లైన్సు.

జగజీవన కళాపరిషత్తు

గత సాయంకాలం జగజీవన కళా పరిషత్తు కార్యవర్గ సమావేశం పరిషత్తు అధ్యక్షులు శ్రీ బోయి భీమన్న అధ్యక్షతన సమావేశమైంది సుఖేలా నిశేకన్, నటవైశాఖిక, కావ్యగాన కళాసమితి అను మూడు సంస్థలను పరిషత్తుకు అనుబంధం చేసుకోడానికి అంగీకరిస్తూ తీర్మానించబడింది. ముఖ్యంగా హరిజన, గిరిజన, వెనుకబడిన తరగతులలో సంగీత, సాహిత్యాది సాంస్కృతిక అభివృద్ధి నిమిత్తము వివిధ జిల్లాలలోనూ పరిషత్తు శాఖలను నెలకొల్పడానికి విరివిగా ప్రచారం చేయడానికి తీర్మానించబడింది ఇందునిమిత్తమై ప్రభుత్వాన్ని, సంక్షేమ శాఖవారిని ధన సహాయం కోరడానికి కూడ తీర్మానించబడింది. ఈ జగజీవన కళా పరిషత్తు గత ఫిబ్రవరి నెల 5 వ తేదీన అఖిలభారత హరిజన, గిరిజన శాసన సభ్యుల మహాసభల సందర్భంలో హైద్రాబాదులో కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం గారిచే ప్రారంభోత్సవం చేయబడింది.

అంబర్‌పేట ఆర్యసమాజం

అంబర్‌పేట ఆర్యసమాజ్ అధ్యక్షుడుగా డాక్టర్ ఎ. యన్. నర్సీములు ఎన్నుకోబడ్డారు. ఇంకా శ్రీయుతులు అంజయ్య ఉపాధ్యక్షుడు, అర్జున్‌పాల్ గుప్త, కార్యదర్శి, కరంలాల్జీ-సంయుక్త కార్యదర్శి, జంగం రాములు - కోశాధికారి, లాల్ సదానంద్ - లైబ్రేరియన్‌గా ఎన్నుకోబడినారు.

ఆరుగురితో కూడిన కార్యవర్గము ఏర్పాటయింది.

విద్యానగర్‌లో శ్రీరామనవమి ఉత్సవములు

హైదరాబాదు, విద్యానగర్‌లో శ్రీరామభక్త సమాజమువారిచే 26 వ తారీఖు మొదలుగా 5 రోజులు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవము జరుపబడినది. అనుదినము సంగీతకచేరీలు, హరికథలు, భజనలు, పురాణ పఠనములు జరుపబడినవి. ఉత్సవములో శ్రీపాతూరి మధుసూదనరావు హరికథ, శ్రీమతి కమలా సుబ్బారావు గానకచేరి, పాండురంగభజన, శ్రీసుబర్ల లక్ష్మీనరసింహమూర్తి (ఆకాశవాణి, హైదరాబాదు) వాయులీనము. విద్యానగర నాట్యమండలి వారిచే 28 వ తారీఖున ప్రదర్శింపబడిన పామగంటి వారి "పాదుకాపట్టాభిషేకము" కలవు

గుర్ఖా పరిషత్ నాయకుని విడుదల

ఖాట్మండు, మార్చి 31

నేపాల్‌లో రద్దు పరచబడిన పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుతం నిషేధింపబడిన గుర్ఖా పరిషత్తు ప్రముఖుడు నగు శ్రీ భారత్ షంషేర్‌ను నిన్న డిటెన్షన్ నుండి విడుదలచేశారు.

భారత్ షంషేర్‌కు ప్రస్తుతం నేపాల్ రాజు ఏర్పరచిన మంత్రి మండలికి మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయని ప్రస్తుతం ఆతడు నేపాల్ రాజుతో సహకరించ తలపెట్టినట్లు అభిజ్ఞులు భావిస్తున్నారు.

దశరథుడుగా శ్రీపులిపాక సుందరరావు, రాముడుగా శ్రీఅయ్యదేవర పురుషోత్తమరావు, భరతుడుగా శ్రీజి. సత్యనారాయణ, శత్రుఘ్నుడుగా శ్రీ వడ్లమాని రామారావు, కైకగా శ్రీజి. వి.యస్. రామారావు, మంథరగా శ్రీ మాచి రాజలక్ష్మీనరసింహారావు నటించారు. 30 వ తేదీవాడు బీదలకు అన్నదానము జరుపబడినది.

జీతాల రోజు

పొదుపుకు శుభ సమయం

మీ పొదుపు మొత్తాలు భారత దేశాభివృద్ధికి తోడ్పడుతాయి

జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికేట్లు కొనండి

వివరాలు ఏ పోస్టాఫీసులోనైనా లభిస్తాయి

DA. 69/61

మీరు ఈ నెల ప్రీమియం చెల్లించాలి కదా?

అయితే సకాలములో ప్రీమియం నోటీసులో సూచించిన కార్యాలయములో మాత్రమే చెల్లించండి.

దబ్బులో కూడ ప్రీమియం నోటీసు జతపరచండి. ఆనోటీసు మీ వద్ద లేకపోతే క్రింద వివరాలు తెలుపుతూ సరైన కార్యాలయములో ప్రీమియం చెల్లించండి:

- మీ పట్టా నెంబరు
- గడువు తేదీ
- చెల్లించు విధము (మాసవారీ, త్రైమాసికము, అర్ధసంవత్సరం, సాలీనా)

ప్రీమియం వసూలు చేయుటకు కార్యాలయమునకే అనుమతింపబడిన బ్యాంకు ద్వారా చెల్లించినచో పై సూచించిన వివరాలన్నీ బ్యాంకునకు తెలియవలయును. అందువల్ల ఆ బ్యాంకు నకైన కార్యాలయమునకు సమాచారమును పంపుట సులభమగును.

ప్రీమియం నోటీసు మీకు అందక పోతే దానికొరకు మీరు ఆగవద్దు.

సకాలములో ప్రీమియం చెల్లించండి

జీవిత భీమా

మీరు భీమా చేసిన నాడే మీకు రక్షణ

ASP/LIC/AS-14C TEL

హైద్రాబాద్ & సికింద్రాబాద్ టైర్ సిండికేట్

ట్రాన్స్‌పోర్టు అపరేటర్ల రిజిస్ట్రేషన్ కార్డులలో దిగువ నంబర్లు గలిగి యుండి ఇంతవరకు టైర్లు నష్టమైనవారు, హైద్రాబాద్ పబ్లిక్ గార్డెన్ రోడ్‌లో గల మా కార్యాలయములో సంప్రదించవచ్చును టైర్లు తీసుకొనే సమయమున వాహనము యొక్క రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్సు పాలసీలు చూపించవలసి యుండును.

7.00-20 నెంబర్లు 45 మాత్రమే

7.50-20 నెంబర్లు 649 ,,

8.25-20 నెంబర్లు 626, 627 ,,

9.00-20 నెంబర్లు 90 నుండి 95 వరకు

8-4-61 సాయంత్రం వరకు టైర్లు యివ్వబడును.

నేటి రాత్రి నేటి రాత్రి

జెమినీ వారి

ఘుంఘట్

(హిందీ)

తా: మీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్ అజంతా

హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్‌వద్ద) సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

బసంత్ టాకీస్‌లో ప్రతిరోజు ఉ॥ 10-0 నుండి 12-0 గం॥ మధ్యన, ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Bahar)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము, చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు, ప్రసిద్ధివహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రం 3-00 గంటల వరకు హైద్రాబాదు ప్రధాన కార్యస్థానముగా గల మెదకుసర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించ బడును.

అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించ బడుదురు.

క్ర. సం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	టెండరు పత్రముల ధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1.	మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మకూరు తాలూకాలో మరికల్ మండి పరిధిలో మరకు మొరము రోడ్డు నిర్మాణము.	K2	రూ. 3800/-	రూ. 12-24	2-5-61	17-4-61 నుండి 27-4-61 వరకు
2.	మహబూబ్‌నగర్ జిల్లాలో హైద్రాబాదు- కర్నూలు రోడ్డు (N.H. 7) పై మైలు 62/4 లో వంతెన నిర్మాణము.	,,	రూ. 7215/-	రూ. 27.54	,,	,,
3.	మహబూబ్‌నగర్ జిల్లాలో హైద్రాబాదు- కర్నూలురోడ్డు (N H 7) మైలురాళ్ళ/3లో వంతెన నిర్మాణము.	,,	రూ. 2800/-	రూ. 21-42	,,	,,

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకముచేసిన అధికారి కార్యాలయము నుండి అమ్మకమువన్నుతో సహా రొక్కంగా చెల్లించి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు పరోజులైనా ఉదయం 10-00 గంటల నుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

సం॥ సయ్యద్ హసన్ అలీ,

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి., మెదక్‌సర్కిల్, హెడ్‌క్వార్టర్ హైద్రాబాద్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

చిట్ టెండరు ప్రకటన (తిరిగి కోరుట)

పబ్లిక్ వర్క్స్ శాఖలో నమోదు కాబడిన కంట్రాక్టర్ల వద్ద నుండి మరియు సుప్రసిద్ధ సంస్థలనుంచి సీలువేయబడిన టెండర్లను ఈ క్రింద సుదహరించబడిన పనికి కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని వివరము	కంట్రాక్టు మొత్తం వుజ్జాయింపు	కంట్రాక్టు విధము	ప్రథమ ధరావతు సొమ్ము	టెండరు పత్రముల యొక్కధర	పని పూర్తి చేయు కాలము
1.	1960-61 సం॥ నందు 12 నూతన పాఠశాలలు స్థాపించే పద్దు క్రింద నిజామాబాద్ వద్ద పాఠశాల భవనము, లేపిక్ శ్రేనింగ్ కొరకు నిర్మించుట.	రూ. 1,25,100/-	కె.2 పీసువర్కు	రూ. 8128/-	రూ. న.పై. 10-90	ఎనమిది నెలలు

గమనిక

(1) టెండర్లను తేది 24-4-1961 న సాయంకాలము 3-30 గంటల వరకు తీసుకొనబడును.
(2) టెండర్లను తేది 24-4-1961 న సాయంకాలము 4-00 గంటలకు యీ దిగువ సంతకం చేసిన అధికారిచే విప్పబడును.
(3) టెండరు పత్రములను షెడ్యూలు రేట్లు, స్పెసిఫికేషనులతోసహా కార్యాలయము పనిచేయు సమయములందు తేది 20-4-1961 నుంచి 24-4-1961 వరకు అమ్మబడును.
(4) ఒప్పందం పత్రముపై సంతకముచేసిన తేది నుండి పై నిర్ణయించబడిన కాలపరిమితిలో పనినంతా పూర్తి చేయవలెను.
(5) అదాయపుపన్నును పూర్తిగాకట్టినట్లు పథకములను అందజేయగల కంట్రాక్టర్లకు మాత్రమే టెండర్లను పై పనికి పంప నర్హత కలదు.
(6) పై పనిని ఎం. డి. ఎస్. ఎస్. పద్ధతిని అనుసరించి నిర్వహించవలెను.
(7) టెండర్లను సమయములో పొందచేసుకొన బాధ్యత టెండర్లను పంపదలుచుకున్న కంట్రాక్టర్లయందే గలదు. ఎట్టి పరిస్థితులలోను, టెండరు పత్రములు తపాలా ద్వారా ఆలస్యంగా ముట్టినచో, ఈ కార్యాలయము ఏ కారణముపైనా అంగీకరించదు. టెండరు పత్రములయొక్క ధరను తపాలా కార్యాలయమునందు చెల్లించినట్లు మనియార్డరు రసీదును, టెండర్ పత్రములను కోరుపత్రముతో సహా జతపర్చి పంపవలెను.

సం॥ టి. వీర్నాధరాయ్,

సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్, రెడ్‌హిల్స్, హైద్రాబాద్. (ద.)

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రేమైకజీవనమే పరిపూర్ణ జీవితము.

ప్రేమవిఫలమైతే మానవుడు నిరాశాజీవిఅని నిరూపించుకధావస్తువు.

ఆర్. పి. ఫిల్మ్స్!

అమర్ రహే యే ప్యార్

తా: రాజేంద్రకుమార్, సంధా, నళినీజయ్‌వంత్, రాధాకృష్ణన్, హనీ.

ప్రభాత్ హైద్రాబాదు.

ప్రతిరోజు, 4 ఆటలు: 12-30, 3-30 6-30, 9-30.

కృష్ణా హైద్రాబాదు ప్యారడైజ్ సికింద్రాబాదు.

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30.

—డిస్ట్రిబ్యూటర్స్: రషీద్ మెహతా అండ్ కంపెని.

(Nima)

చిత్తూరు జిల్లాలో సహాయతా చర్యలు

హైద్రాబాద్, మార్చి 31

అనుకూల వాతావరణ పరిస్థితుల మూలంగా చిత్తూరు జిల్లా గ్రామాలలో దెబ్బతిన్న మెట్ట భూములపై 1870 ఫస్లీ కిస్తును తగ్గిస్తూ ప్రభుత్వం ఆదేశించింది.

వాలుగణాలు అంతకంటె తక్కువ వంతున పండిన పంటకు పూర్తి రెమిషను, వాలుగు అణాలకంటె ఎక్కువ, ఆరణాలకంటె తక్కువవంతున పండిన పంటకు సగం రెమిషనూ వర్తిస్తుంది.

అంతేగాకుండా పరిస్థితినిబట్టి భూమి కిస్తు పాతబాకీలను, వాయిదాలమీద కెళ్లించే రుణాలను ఒక సంవత్సరం పాటు కలెక్టరునిర్ణయంపై దెబ్బతిన్న ప్రాంతాలలో వాయిదా వేయుమని కూడా ప్రభుత్వం ఆదేశించింది.

చిత్తూరుజిల్లాలో 1870 ఫసలీలో జామపరిస్థితుల మూలంగా దెబ్బతిన్న గ్రామాలు:

1. కిందవేర్కొన్న 15 గ్రామాలు తప్ప వాయల్పాడు తాలూకా మొత్తం.

1. చింతపర్తి, 2. తరిగొండరాచపల్లి, 3. అమిలపల్లె, 4. ఎనుగొండపాయం, 5. అరిగలయపల్లె: 6. మర్రిమాకులపల్లె. 7. ఖండ్రిగ, 8 మహల్, 9. తోరాలకుంట, 10. పాతగడ, 11. గడిగచింత, 12. కోన, 13. గుడిబండ, 14. రత్తిగుంటపల్లె, 15. వెల్లోపల్లి.

2. కిందతెల్పిన 11 గ్రామాలుతప్ప మదనపల్లి తాలూకా మొత్తం.

1. మోరకంపల్లి, 2. కాశీరావుపేట, 3. మాలపాడు, 4. వేమపల్లి, 5. అంగల్లు, 6. కొండమర్రి, 7. కందుకూరు, 8. పట్టెంవాండ్లపల్లి, 9. తెన్నేపు, గారిపల్లి, 10. పెద్దవాలయం, 16. వడిగడ్డ తిప్పసపల్లి.

3 బంగారిపాలయం సబ్ తాలూకా యీరాల ఫిర్కాలోని.

1. పుల్లూరు, 2. కొత్తపల్లె, 3 ముడిగోలం, 4. చిగారపల్లె, 5. కడిపాకం గ్రామాలు.

4. చంద్రగిరి తాలూకా చంద్రగిరి ఫిర్కాలోని.

1. తాండంయాడ, 2. రెడ్డియారిపల్లి, 3. మిట్టపాలెం గ్రామాలు.

ఇండియాలో తొలి టైర్ల ఫ్యాక్టరీ

అమెరికన్ సంస్థ సహాయంతో నిర్మాణం

మద్రాసు, మార్చి 31

ప్రీమియర్ టైర్స్ లిమిటెడ్ వారు తలపెట్టిన కొత్త టైర్ల ఫ్యాక్టరీ నిర్మాణం ఎర్నాకులం పరిసరాలలో చురుగ్గా సాగుతున్నది. ఇది రోజుకు 1000 టైర్లు ఉత్పత్తి చేయగలదు. ఇది తొలి భారతీయ టైర్ల ఫ్యాక్టరీ.

దీని నిర్మాణానికి రెండుకోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. డేటన్ (ఓహైయో) లోని డేటన్ రబ్బరు కంపెనీ అనే ఒక అమెరికన్ సంస్థ ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సాంకేతిక సహాయం చేస్తున్నది. అంతేకాకుండా ఈ అమెరికన్ సంస్థ 10లక్షల రూపాయలు పెట్టుబడికూడా పెడుతున్నది.

దీని నిర్మాణానికి క్యూరింగ్ డ్రెస్సులకుగాను అమెరికా 75 లక్షల రూపాయలు కిమ్మతుచేసే యంత్రపరికరాలు, ఫిటన్, జర్మనీలు 50 లక్షల రూపాయలు కిమ్మతుచేసే పరికరాలు ఇవ్వనున్నవి. వీటిలో తొలికిత్తా వరుకులు ఇటీవలనే కొచ్చిన్ రేవులో దిగినవి. ఈ రేవు పట్టణానికి 8 మైళ్ళ దూరాన ఉన్న ఆలువాలు (ఆల్వేలో) ఈ యంత్రనిర్మాణానికి అవసరమైన భవనాలను నిర్మిస్తున్నారు. నీరు, విద్యుచ్ఛక్తి ఆధారాలు ధారాళంగా గల ఆలువా ఇప్పటికే ఒక పెద్ద పారిశ్రామిక కేంద్రమయింది. ఇక్కడ కెమికల్ అల్యూమినమ్, రేయాన్, ఆవుళి కర్మాగారాలుఉన్నవి. ఆలువా జాతీయ రహదారిమీద ఉన్నది.

గతసంవత్సరం జనవరిలో ఈఫ్యాక్టరీకి ప్రధాని నెహ్రూ శంకు స్థాపన చేశారు. వచ్చే సంవత్సరారంభంలో ఈఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభంకాగలదని భావించబడుతున్నది.

ఇండియా రబ్బరు ఉత్పత్తిలో 90 శాతం కేరళ రాష్ట్రంలోనే ఉత్పత్తి అవుతున్నదికాబట్టి ఈఫ్యాక్టరీకి కావలిసిన ముడి సరుకు అందుబాటులోనే ఉంటుంది.

నల్గొండ జిల్లా యాదవసంఘం

అధ్యక్షుడుగా శ్రీ మన్నె మల్లయ్య ఎన్నిక

నల్గొండ, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ యాదవసంఘం ఉపాధ్యక్షులగు శ్రీ కాదిరేడి సత్యనారాయణ యాదవ అధ్యక్షతన 19వతేదీ ఆదివారంరోజున జరిగిన నల్లగొండ జిల్లా యాదవుల సమావేశమునందు జిల్లా వివిధ శాలూకాలనుండి యాదవులు పాల్గొనుటయేగాక వరంగల్ జిల్లా నుండి శ్రీయుతులు ఎస్. ఆర్. సత్యనారాయణ, వి. వెంకటనారాయణ. కరీంనగరుజిల్లానుండి శ్రీయుతులు జంగం అమరయ్య, వెంపాని వెంకటయ్య, మారం ధర్మయ్య, ఎస్. శంకయ్య. తెనాలినుండి శ్రీ తాడిబోయిన పున్నయ్య, గుంటూరునుండి శ్రీ పాశంవెంకటేశ్వర్ రావు ఆదిలాబాద్ నుండి శ్రీ ఎ. గుండయ్య హైదరాబాదునుండి శ్రీ చిటలోయిన వీరప్ప, జి. గండయ్య, గిరి బాలయ్య జి. మల్లయ్య, కె. మల్లేశం వగైరా ఆంధ్రప్రదేశ్ యాదవసంఘం పక్షమున పాల్గొనిరి. నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులగు శ్రీశంకర్ రావు గూడ పాల్గొనిరి. ఉపన్యాసకులు, "పాల" సహకారసంఘములు, "ఉన్ని" సహకార సంఘములు, "గొర్రెమేకల" వ్యాపారమునకు కూడ సహకారసంఘములు స్థాపించుకొని ఆర్థికంగా అభివృద్ధిచెందుటయేగాక సాంఘికముగా అభివృద్ధి చెందవలెనని "పంచరాయిభూములు" 10 శాతంకు తక్కువఉన్న గ్రామాలవారు సంఘముద్వారా ప్రభుత్వదృష్టికి తేవలయునని మరియు ముఖ్యముగా బాలబాలికలను చదివించవలెనని ఉపన్యసించిరి.

పంతొమ్మరణానికినంకాపంచెల్లడించబడింది "గొల్ల" అను శబ్దస్థానమందు యాదవశబ్దము వాడవలెనని కోరబడింది. గుంటూరునందు నిర్మించనున్న యాదవసంఘ ఉన్నత పాఠశాలకు హాస్టల్ కు అధికమొత్తములో విరాళములుయిచ్చి, యాదవ జాత్యభివృద్ధికి తోడ్పడగలందులకు యాదవసంఘీయులనుకోరుచు తీర్మానించబడినది.

ఆంధ్రప్రదేశ్ యాదవసంఘంశాఖ నల్లగొండజిల్లా యాదవసంఘమునకు అధ్యక్షులుగా శ్రీ మన్నె మల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఎర్రసాని సత్యయ్య శ్రీ గడ్డం వీరయ్య, కార్యదర్శి శ్రీ వి. నరసింహారావు;సహాయకార్యదర్శి శ్రీ కెట్టి పర్వతాలు, కోశాధ్యక్షులుగా శ్రీ అల్లె పిచ్చయ్య యాదవగార్లు మరియు వివిధ శాలూకాలనుండి 18 మందిని కార్యవర్గసభ్యులుగా నొక కమిటీయేర్పరచబడినది.ఆంధ్రప్రదేశ్ యాదవసంఘం ప్రధానకార్యదర్శి గారగు శ్రీ గడ్డం మల్లయ్య అభివందనములతో సభ ముగిసెను.

కె. జి. ఆసుపత్రి అసిస్టెంట్ సర్జన్‌కు శిక్ష

హైద్రాబాదు, మార్చి 31

లంచగొండి నిరోధ చట్టం క్రింద ఆగ్నేయ రైల్వేకు చెందిన వాల్తేర్ రైల్వే ఆస్పత్రి అసిస్టెంట్ సర్జన్ డా. ఎ. కె. ముఖుంచార్‌కు ఒక సంవత్సరం కఠిన శిక్ష రూ. 25 లు జరిమానా విధిస్తూ జరిమానా చెల్లించని పక్షంలో 15రోజులు అదనముగా జైలు శిక్ష అనుభవించాలని సికింద్రాబాదు స్పెషల్ పోలీసు ఎస్టాబ్లిష్ మెంటుకు చెందిన ప్రత్యేక జడ్జి శ్రీ ఎం. వి. పి. మూర్తి తీర్పుచెప్పారు.

విశాఖపట్నంలోని కె. జి. ఆస్పత్రిలో చికిత్స పొందే వసతికల్పించడానికి డా. ముఖుంచార్ తమ వ్యాధితో బాధపడే ఒక రైల్వే ఉద్యోగి విషయంలో జిల్లా వైద్యశాఖాధికారికి సిఫార్సు చేయడానికి లంచం యిమ్మని అతనిని అడిగాడని పోలీసు అధికారులు పన్నాగంతో డాక్టరును నేరంచేస్తుండగా అరెస్టు చేయటం జరిగిందని ప్రాసిక్యూషన్ కథనం.

దిల్‌సుఖ్ నగర్ కాలనీలో అసౌకర్యాలు

హైద్రాబాదు, మార్చి 31

దిల్‌సుఖ్ నగర్ 8వ కాలనీలో 18 గృహాలు నిర్మించబడ్డాయి. వాటిలో 120 మందికి పైగా మకాం చేస్తున్నారు. ఈ ఇండ్లు 1951 లో తలాతోకా లేకుండా నిర్మించబడ్డాయి. నీటి వసతా, విద్యుత్ సౌకర్యాలు మురుగు నీటి పారుదల యేర్పాట్లు, హైదరాబాదు-మచిలీపట్నం రోడ్డుకు కలుపు అడ్డ రోడ్లు యే ర్పాటు చేయవలసి యున్నవి. దిల్‌సుఖ్ నగర్ ఉస్మానియా యూనివర్సిటీ రోడ్డుకు కూర్పు దిశగా వున్నది. ఈ కాలనీ గురించి అధికారులు పట్టించుకోవక పోవడం దురూహం. 8 యేండ్లు ప్రయత్నించగా విద్యుత్ సౌకర్యం యీ ప్రాంతానికి లభించింది వివిధ శాఖలకు చెందిన అధికారులకు కాలనీ వాసులు యెన్ని విజ్ఞప్తులు పంపుకొన్నా వీరి ఆలనా పాలనా చూచినట్లు కనపడటంలేదు ఇంతవరకు నీటి వసతి లభించ లేదు. రోడ్డు మార్గం సరిగా లేనందు వల్ల యీ ప్రాంతీయులు రిక్షాలలో గమ్యస్థానాలకు చేరాలని ఆశపడితే 50 నయా పైసలు చెల్లించుకోవలసి వస్తున్నది. మంచినీటి సరఫరా లేనందువల్ల యీక్కడ వుండే ప్రతిగృహస్తు కాగితీరుకు విధిగా రూ. 1-50 న. పైసలు నుంచి రూ. 3 ల వరకు చెల్లించుకోవలసి వస్తున్నది. కాలనీవాసులంతా తక్కువ జీతగాండ్లేనని అందరెరిగినదే. ముందు అక్కడి నీటి ఎద్దడిని వెంటనే తొలగించటం వర్షాకాలం వచ్చేలోగా మిగిలిన వసతులు యేర్పాటుచేయటం అధికారుల కనీసధర్మమని కాలనీవాసుల ఆకాంక్ష. (ఒ వి)

బేతాళ స్వామి కమ్యూనిటీ అభివృద్ధి మేళా

నిజామాబాదు, మార్చి 30

బేతాళస్వామి కమ్యూనిటీడెవలప్ మెంట్ మేళా యీనెల 28 నుండి 25 వరకు జరిగింది. ఈ సందర్భంలో జాన్సువాడ పంచాయతీ సమితి ఎగ్జిబిషన్‌ను యేర్పాటు చేసింది. వ్యవసాయ శాఖ గ్రామీణ కళలు, చేతి వృత్తుల కేంద్రం. సహకార కుట్టుపని కేంద్రం, గాంధీపూర్ తుంగభద్రపల ఉత్పత్తి కేంద్రం చిల్లరిగి కుండల సహకార ఉత్పత్తి కేంద్రం ఎగ్జిబిషన్‌లో తమ వస్తువులను ప్రదర్శించాయి.

మేళా సందర్భంలో జాన్సువాడ ప్రాథమిక వైద్య కేంద్రం లేబిషికు (ప్రదర్శనం) నిర్వహించింది. ఈ సమయంలో జరిగిన క్విజ్‌పోటీలలో పెద్దలు పిన్నలు పాల్గొన్నారు. సమితి విస్తరణాధికారులు, వివిధ విస్తృత శాఖలకు చెందిన ఉద్యోగులు ఆయా అంశాలపై ప్రసంగాలు చేశారు. చుట్టు ప్రక్కల 85 గ్రామాలకు చెందిన 16 వేల మంది గ్రామీణులు మేళాఉత్సవాలను తిలకించారు. జాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మెన్ శ్రీ నార్ల రాజయ్య గుప్త సగన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శ్రీనివాస రెడ్డి సాంఘిక సేవకులు నిజామాబాదు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. హనుమంత్ రెడ్డి నిజామాబాద్ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కిషన్‌దాసులు ఎగ్జిబిషన్ ప్రదర్శనమును చూడవచ్చిన ప్రముఖులలోకలరు.

వరంగల్ కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులుగా శ్రీ మధుసూదన్ రెడ్డి ఎన్నిక

వరంగల్, మార్చి 31

వరంగల్ కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్ష పదవికి బ్యాంకు అవరణలో నేడు ఎన్నికలు నిర్వహించబడగా శ్రీ ఎమ్. మధుసూదన్ రెడ్డి ఎన్నికైనారు. ఇదే సమయములో ఉపాధ్యక్షులుగా శ్రీ జి. సత్యనారాయణ, కార్యనిర్వాహక వర్గ సభ్యులుగా శ్రీయుతులు వి. రాఘవరెడ్డి, బేతి కేశవరెడ్డి ఎన్నుకో బడినారు.

జైలానం. 12 క్రింద కాండును జారీ చేయుటకు శ్రీ ఇ. లక్ష్మారెడ్డి ఎన్నికైనారు.

కిష్ప్రాంతంలో చెరువు కట్టతెగి 145 మంది మృతి

మార్చి 18న జరిగిన దుస్సంఘటన వివరాలు

మాస్కో, మార్చి 31

ఉజ్బెకిస్తాన్‌లోని కిష్ప్రాంతంలో మార్చి 18న చెరువుకట్ట విరిగిపడిన ప్రమాదంలో 145 మంది చనిపోయారనీ 149 మంది గాయపడ్డారనీ నేడు అధికారికంగా తెలుపబడింది.

ప్రమాదానంతరం వెంటనే ప్రాంతీయ ప్రభుత్వ విచారణాసంఘ నివేదిక నేడు కిష్ పత్రికలో ప్రచురితమైంది.

మార్చి 18 ఉదయం 8-30గంటకు పెనుతుఫానుగాలికి చెరువునీరు ఉవ్వెత్తుకు లేవడంతో కట్టతెగి మట్టినీరు గ్రామంలోకి ప్రవహించాయి.

మద్యపాన నిషేధం అమలు

అధికారుల సమావేశంలో సమస్యలపై చర్చ

హైద్రాబాదు, మార్చి 31

ఆంధ్ర ప్రాంతంలోని మద్యపాన నిషేధ శాఖ అధికారుల తొలి సమావేశం హైద్రాబాదులో ఎక్సైజు, మద్యపాన నిషేధ శాఖ కమిషనరు కార్యాలయంలో మార్చి 26, 28 తేదీలందు జరిగింది. ఎక్సైజు, మద్యపాన నిషేధం, లఘుపరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మద్యపాన నిషేధ నిబంధనల అమలుకు సంబంధించిన సమస్యలను, వృత్తి పోయిన గీత పనివారికి పునరావాస సౌకర్యాలు కల్పించడానికి తీసుకునే చర్యల గురించి, ప్రస్తుతం బయటపడిన లోపాలను తొలిగించి, వాటి స్థానే కొత్త మార్గాలను అనుసరించే విషయాలను గురించి సమగ్రంగా చర్చలు జరిగాయి అధికార్లు పూర్తిగా వారి విధులకు కట్టుబడి వుండాలనీ, అవసరమయిన చోట నిబంధనలకు సవరణలు చేసి అయినా నిషేధాన్ని తీవ్రంగా అమలు పరచాలనీ, సారాయి, కల్లు తయారు చేసే వాళ్ళకు ఆర్థికంగా సహాయం చేసేవారిని రూపుమాపాలనీ, ప్రచారం ద్వారా ప్రజల సహకారం పొందాలనీ, మాదిరి పరిశీలనలు కొనసాగించాలనీ, వృత్తిపోయిన గీతపని వారి జీవన ప్రమాణాలను పరిశీలించడానికి, సహాయక చర్యలకై పథకాన్ని తయారు చేయడానికి విచారణ సంఘాలను నియమించాలనీ ఎక్సైజు మంత్రి ఉద్ఘాటించారు. వివిధ సూచనలను అమలు పరచేందుకు అధికారులు అఖరున అనేక ప్రతిపాదనలను రూపొందించారు.

ఎక్సైజు, మద్యపాన నిషేధ శాఖ కమిషనరు, రివెన్యూ బోర్డు రెండవ సభ్యుడు అయిన శ్రీ కె. యస్. అనంతరామన్ అధికారులు ఎదుర్కొనవలసిన సమస్యలపై ప్రసంగించి చర్చలో పాల్గొన్నారు. రివెన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ కె. యం. ఉన్నిత్తన్, తృతీయ సభ్యుడు శ్రీ యస్.వి. అయ్యంగారులుకూడా సమావేశంలో పాల్గొని సలహా నిచ్చారు. శ్రీ ఉన్నితన్ ముఖ్యంగా సహాయక చర్యల గురించి నొక్కిచెప్పి, రామకృష్ణమిషన్ వంటి ప్రజాసంస్థల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు శ్రీ పి. వి. చలపతి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ కర్యంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నం. 4412

హైద్రాబాద్, మార్చి 31

(క్వింటల్ ధరలు)

వాసకరాంలు	58-00	59-00
గర్కలు	50-00	54-00
పాలకుర్లు	56-00	58-00
24 నంబర్లు	64-00	66-00
బంగారుతీగెలు	67-00	71-00
గుజ్జలు	58 00	60-00
గొట్టెపియ్యం	50-00	51-00
కుసుమపియ్యం	59-00	60-00
దొడ్డపియ్యం	53-00	54-50
పెంటరు	55-0	59-00
పాంబర్లు	67-00	71-00
కొత్తపాంబర్లు	62 00	63-00
మాకలు	30-00	40-00
వరంగల్ పాం. పాం.	74-50	75 00
బన్సి గోధుమలు	58-00	61-00
శర్బతి గోధుమలు	58-00	61-00
కుస్మలు	50-00	52-00
కందులు పెద్దవి	41-50	42-50
కందులు చిన్నవి	86-00	87-00
మిరుములు	52.00	55-00
పెసగలు	48.00	44-50
తెల్లం కొం	25-00	82 50
పెసళ్ళు కొం	52-00	56-00
శనగలు	86 00	88-00
తొన్నలు	81-50	88-00
మిరపకాయలు	85 00	148-00
పసుపు	80-00	92-00
ఉల్లిగడ్డ కొం	8 50	14-00
చింతపండు కొం	65-00	90-00
నల్ల వుమలు	82-00	88-00
తెల్లనువ్వులు	152-00	172-00
పద్దలు		
పెద్ద కందిపప్పు	56-00	56-50
చిన్న కందిపప్పు	51-00	52-00
శెనగపప్పు	78-00	75-00
పెసరపప్పు	75-00	76-00
మినుపపప్పు	72-00	78-00
అముదాలు	65-00	68-50
ఇంకపిండి	45-00	46-00
ఇలాతిచావ చిం 18	74-50	75-00
యెర్రనువ్వులు	180-00	185-00
యెర్ర తొగ	52-50	21-00
అల్లం	50-00	60-00

రాకపోకలు

ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, ఏప్రిల్ 2 వ తేదీ ఉదయము బయలుదేరి మద్రాసువెళ్ళి, అక్కడనుంచి తిరుపతి-తిరుమల చేరుకుంటారు. విజయవాడ, నెల్లిపేట, రాజమండ్రి, అమలాపురము పసర పందిపాడు, పాలకొండ, కొమ్ముగారియవల్లి, పల్లిపేట, డోల, పోలకి, వరసన్నపేట, వాల్తేరు పర్యటించి 7వ తేదీ సాయంత్రం విమానంలో తిరిగి హైదరాబాదుకు వస్తారు.

దేవాదాయ, ధర్మాదాయాలు, సహకార శాఖలమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి, ఏప్రిల్ 5వ రాత్రి బయలుదేరి విజయవాడవెళ్లి అక్కడనుంచి గుంటూరు, తెనాలి, కొల్లూరు, తురుమెళ్ల పర్యటించి 10 వ తేదీఉదయము హయిదరాబాదు చేరుతారు.

ఆరోగ్య, వైద్యశాఖామంత్రి శ్రీ పి.వి.జి. రాజు మార్చి 31 సాయంత్రం బయలుదేరి సామర్లకోట వెడతారు. అక్కడనుంచి రాచపల్లి, తోటపల్లి, కాకినాడ, పొలమూరు (వ. గోదావరి జిల్లా) గొర్లనమూడి, తాడేపల్లిగూడెం, కొత్తపేట, అమలాపురం, రాజమండ్రి, విశాఖపట్నం, విజయనగరం పర్యటించి ఏప్రిల్ 14 వతేదీ సాయంత్రం రాజధానికి తిరిగివస్తారు

కర్నూలు జిల్లాలో పొదుపు ఉద్యమం

వారంరోజుల్లో 15 న్నర లక్షల వసూలు

ఆదోని, మార్చి 31

జాతీయ పొదుపు ఉద్యమం సహాయార్థం గత 27 వ తేదీన ఆదోనిలో "కురుక్షేత్ర" నాటక ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. సినీనటుడు శ్రీ రఘురామయ్య అధ్వర్యంలో ఏర్పాటైన ఈ నాటకంలో ఆంధ్రలోని అగ్రశ్రేణి నటులంతా పాల్గొన్నారు.

గత వారంలో ఈ ఉద్యమంక్రింద 15 న్నర లక్షలు వసూలైనట్లు కర్నూలుజిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకటించారు. జిలాకలెక్టర్లర్ శ్రీ జి నారాయణ రెట్టి మాట్లాడుతూ ఈ ఉద్యమాన్ని కర్నూలు జిల్లా ప్రజలు ఎంతగానో ప్రోత్సహించారని, జిల్లా పరిషత్తు, పంచాయతి సమితుల అధ్యక్షులు తదితర స్థానిక నాయకులు పూర్తిగా సహకరించారని పేర్కొన్నారు.

డిప్యూటి కలెక్టర్ నాటకములో పాల్గొన్న కళాకారుల నందరిని అభినందించారు.

యెల్లిగడ్డ	35-00	50-00
పల్కునూనె		22-10
ధనియాలు	90 00	100-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి
దర్శియ్య సిద్ధంబర్ బజారు
ఫోన్ నెం.4890.

హైద్రాబాద్, మార్చి 31

బంగారం	140.00
ఆభరణపులు	140-25
సవరన్	94-50
వెండి 100 తు.	284-00
చిల్లర	2-37

నేటిరాత్రి నేటిరాత్రి

జాతీయ చిత్రా మందిర్స్:

గర్ల్ ఫ్రెండ్

తా: కిషోర్ కుమార్, వినోద్ గుప్త, వహీదారహమాన్, ధుమల్, నజీర్ హుస్సేన్, దైనిఇరాని.

దీపక్ ప్రకాష్

హైద్రాబాద్. మంగల్‌హాట్.

చిత్రా-సికింద్రాబాద్.

ఆటలు: 8-30, 6-30, 9-30

స్టేట్-బారంగాబాద్.

రిత్ పాద్ (ప్రయివేట్) లి. విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యల పట్ల కమ్యూనిస్టు పార్టీ దృక్పథం

హైదరాబాదు, మార్చి 31

ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎదుర్కొనే వివిధసమస్యలపట్ల కమ్యూనిస్టు పార్టీ దృక్పథాన్ని ఇటీవలి లిజిస్లేట్ సమావేశాల్లో కమ్యూనిస్టు పార్టీ వ్యవహరించినరీతిని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ఈవేళ పత్రికలవారికి వివరించారు.

మంత్రివర్గంలో విభేదాలు అంతకంతకూ అధికమౌతున్నపరిస్థితుల్లో ఈసమావేశాలుజరిగాయనీఆయనఅన్నారు

"ఇటీవలి హైకోర్టు తీర్పు మంత్రివర్గ పరిస్థితిని మరింత హీనపరిచింది. రహదారిమంత్రి రాజీనామాను అంగీకరించడానికి ముఖ్య మంత్రి వెనుకాడడం పార్లమెంటరీ సంప్రదాయాల్లోఒక దురాచారాన్ని సృష్టించింది. మంత్రివర్గసభ్యులు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో ప్రజలు మంత్రివర్గ నిజాయతీని, సమైక్యతను శంకిస్తున్నారు. అందువల్ల కమ్యూనిస్టుపార్టీ ఒకళ్లు ఇద్దరుగాక మంత్రివర్గం మొత్తముగా రాజీనామా చేయాలని కోరవలసివచ్చింది" అని శ్రీ సుందరయ్య వివరించారు.

"ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశ్రమల స్థాపనకు రాష్ట్రప్రభుత్వం శ్రేంబాన్ని ఒప్పించలేకపోయినందుకు వైద్యశాఖ పోలియో వ్యాధి నివారణకు తగినమందును సంపాదించలేక పోయినందుకు ప్రతిపక్షం ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించింది" అని కూడా ఆయన తెలియజేశారు.

కాంగ్రెస్ నాయకులు తమముఖ్యప్రయోజనాలకోసం పరిపాలనా యంత్రాంగంతో ఐక్యం చేసుకుంటున్నారనడానికి ఆంధ్రవిశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ నియామకం మరో నిదర్శనం అన్నారు. "ముఖ్యమంత్రి వాస్తవాన్ని మధ్యపరిచి శాసనసభను తప్పుదారి పట్టించడం ఎంతో ఆశ్చర్యకరం" అనిశ్రీసుందరయ్యతెలియజేసారు

ఈవిషయంలో గవర్నర్ ఉత్తరం ద్వారా ఆసలు సంగతి బైటపడింది. గవర్నర్ పేర్ల జాబితాను ప్రభుత్వానికి పంపడమేకాకుండా దాని సలహా తీసుకోవడానికి గూడా ప్రయత్నించడం ఎంతో ఆశ్చర్యం కల్గిస్తున్నది.

ఈఉత్తరం మనకు తెలిసినసంగతులకంటెఇంకా ఎక్కువమరుగువున్నదనే సమాధానాన్ని ధ్రువపరుస్తున్నదన్నారు.

శాసనసభను తప్పుదారి పట్టించిన ముఖ్యమంత్రి చర్య పక్షా పాక్షికులకు భంగంకాదా అనే విషయాన్ని తమ పార్టీ పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు.

"పరిపాలనా యంత్రాంగం ఎంత హీనస్థితికి దిగజారిపోయిందో ప్రజలకు ఎరుకపర్చాలని మా పార్టీ భావిస్తున్నది. దేశ పురోభివృద్ధికై విమోచనసూచించే కార్యక్రమాలను, ధనాలను ప్రభుత్వం అంగీకరించగలదని మేమనుకోలేదు. కాని కనీసం తమ విధానాలను నిబంధనలను, ప్రకటనలనైనా అమలు పర్చగలదనిభావించాము" అనిఆయనఈగోష్ఠినిముగించారు.

10 ప్లాట్లు మాత్రమే మిగిలియున్నవి

సోమాజిగూడలో తక్కువ రేటుకు చిన్న భవన నిర్మాణమునకు ప్లాట్లు కొనదలచిన వారు వ్యక్తిగతముగా సంప్రదించగలరు.

సెంట్రల్ ప్రాపర్టీ కార్పొరేషన్

8-6-111/1, హిమాయత్‌నగర్, లిబర్టీరోడ్, హైద్రాబాద్.

(BAHAR)

వేలం అమ్మకం

మదీనా ఆక్షన్ హౌస్‌లో 2-4-81 ఆదివారం ఉ. 10-0 గంటలకు రంగూన్ టేక్‌వుడ్ దూలములు భారీ రకములో గల కొయ్య కమ్ములు ఛాప్స్, గ్యావల్స్‌కడ్డీలు, 17'×12"×16" 16'×8"×8" 8'×8"×6", 12'×4"×2", 12'×5"×2½ N 12'×6" ×2" 21'×15" × 12", 20', 12"×10" మరియు తలుపు ఫ్రేమ్‌చర్, అలమరాలు, మంచములు డ్యూరీలు పైకిళ్ళు వేలం చేయబడును.

మహమ్మద్ మహబూబ్
గవర్నమెంట్. వర్క్ అక్షనీర్
(ప్రొప్రయిటర్)
మదీనా ఆక్షన్‌హౌస్.

టెండర్ నోటీసు

వెదురు చాపలు, వెదురు, బ్యాలీస్ సప్లయి

దిగువ నుదాహరించబడిన వస్తువుల సప్లయికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

1. కొత్త వెదురుచాపలు సైజు 7 అ × 5 అ.-	9,000
2. కొత్త వెదుళ్ళు 2" మందం 12 అ మంది 14 అ. పొడవు.	14,000
3. న్యూ గైరీవుడ్ బ్యాలీస్ 4" డయామీటర్ మధ్యన 12 అ నుండి 14 అ. పొడవు.	1,200

టెండర్లు మేనేజింగ్ డైరెక్టర్, నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ ఫతేమైదాన్‌రోడ్, హైద్రాబాద్ (ఆ. ప్ర.) అడ్రసు 10-4-1981 లోపున అందునట్లు పంపవలెను. మా టెండరు నిబంధనలు షరతులప్రకారము నర్టిఫైచేసిన చెక్కులు లేక నగదు రు. 500/- డిపాజిట్ పైకము టెండరు వెంట పంపించవలెను.

రేటు: ఎఫ్. ఒ. ఆర్. సక్కర్‌నగర్. సెంట్రల్ రైల్వే ప్రకారం వుండవలెను.

వస్తువుల అందజేయుట :- కార్యక్రమం ప్రకారం 30-4-1981 లోపున పూర్తి మొత్తము అందజేయవలెను.

ఫతేమైదాన్‌రోడ్, హైద్రాబాద్ (ఆ. ప్ర)

పర్చేజ్ ఆఫీసర్
నిజాంసుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్.

నేటిరాత్రి నేటిరాత్రి

దేవర్ ఫిలిమ్స్:

కార్మిక విజయం

తా: జెమిని గణేశన్, ఎస్. వి. సుబ్బారావు, బి. సరోజాదేవి, రీటా. కన్నాంబ, మాలతి, మున్నగువారు.

సాగర్ అలంకార్
హైద్రాబాద్. సికింద్రాబాద్
ఆటలు:- 2-30, 6-30, 9-30. గం.

జంట నగర ప్రేక్షకులను ఆనంద పరవశులు గావిస్తున్న నేటి మేటి సాంఘిక చిత్రం.

ప్రతి భార్య, భర్త, భార్యలు కాబోయేవారు భర్తలు కాబోయే వారు తప్పక చూడవలసిన చిత్రం.

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి:

భార్యాభర్తలు

నిర్మాత: ఎ వి సుబ్బారావు. దర్శకత్వం: ప్రత్యగాత్మ. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

తా: నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, పద్మనాభం, కృష్ణకుమారి రమణారెడ్డి, సూర్యకాంతం, గిరిజ, సంధ్య.

కమల్ రాజేశ్వర్ శ్రీనివాస్
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

ఆటల సమయాలు: 2-30, 6 00, 9-30

8-4-81 నుంచ